# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 2 మే 2024 పేజీలు 13


## ఎల్బీనగర్‌లో....
# వింత రాజకీయం
## జంపింగ్ జిలానీలతో జనం పరేషాన్

- అధికార పార్టీ కోసం వెంపర్లాట
- బడుగులను అణగదొక్కడానికా ?
- ఉద్యమ నేతను ఓడించడానికి కుట్రలా
- విస్తుపోతున్న ఎల్బీనగర్ ప్రజలు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్నికల వేళ ఎల్బీనగర్ నియోజకవర్గంలో వింత రాజకీయాలు నడుస్తున్నాయి. జనం ఓట్లతో గెలిచి, అభిమానుల అండతో ఎదిగి ప్రజా నాయకులుగా చెలామణి అవుతున్న నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎన్నికల వేళ తమ తమ స్వార్థం కోసం పార్టీలు మారుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు అధికార పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ టికెట రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరి అధికార పార్టీ అభ్యర్థి రెడ్డి గెలుపు కోసం ఆ వెంటనే బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం బుజ్జగింపుతో తిరిగి బీఆర్ఎస్‌లో కొనసాగారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుదీర్‌రెడ్డి గెలిచారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆ వెంటనే పార్లమెంట్ ఎన్నికలు వచ్చిన సందర్భంగా మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన పాత మిత్రుడు పట్నం మహేందర్‌రెడ్డి సతీమణికి టికెట్ రావడంతో మహేందర్‌రెడ్డి సూచనతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు ఆయన అభిమానులు మిగతా 2లో

## పదేళ్లు కేసీఆర్ పెట్టిన కేసులకు
# భయపడ్డామా ..?

- ఇప్పుడు మోడీ పెట్టిన కేసులకు భయపడతామా
- తెలంగాణకు ఏమీ చేయని బీజేపీ మనకు అవసరమా
- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే బీజేపీని చిత్తుగా ఓడించాలి
- శేరిలింగపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణకు మోదీ ఇచ్చింది గాడిద గుడ్డు అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. శేరిలింగంపల్లిలో రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి ఎంపీ అభ్యర్థి డా. రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ .జెరిపేటి జైపాల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్,మహిపాల్ యాదవ్,కాగ్రెస్ కార్యకర్తలతో కలిసి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు . మోదీ, కేడీ కలిసి సిలిండర్ రూ. 12 వందలు చేశారని అన్నారు. రిజర్వేషన్ల రద్దుకు భాజపా కుట్ర చేస్తోందని విమర్శిస్తే.. గాంధీభవన్కు అమిత్షా దిల్లీ పోలీసులను పంపించారు. దిల్లీ నుంచి బెదిరిస్తే బెదురుతామా? చంచల్గూడ, చర్లపల్లికి జైలుకే వెళ్లాం. మిగతా 2లో

## రాజకీయ పార్టీల ప్రతినిధులు-
# అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఏన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య,పలీస్ అబ్జర్వర్ శశాంక్ ఆనంద్, డి.ఆర్.ఓ. వెంకటాచారిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి,జనరల్ ప్రతినిధి పి.ఐ. శ్రీవిద్య,పోలీస్ ప్రతినిధి శశాంక్ ఆనంద్‌లు మాట్లాడుతూ ప్రశాంతంగా మిగతా 2లో

## రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,మేజర్ న్యూస్.. మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎ ఎస్ రావు డివిజన్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దిన్, మహేష్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తజవుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టజీవుల విముక్తి బావుటా మేడే

## మతోన్మాద కార్పొరేట్ శక్తులను గద్దె దించండి : వెంకట రామయ్య

## రైటప్ : మేడే వేడుకల్లో పాల్గొన్న సిపిఎం సిఐటియు సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మతోన్మాద కార్పొరేట్ శక్తులను గద్దె దించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, బాచుపల్లి మండల కార్యదర్శి మూడవ డివిజన్ కార్పొరేటర్ బి వెంకట రామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికులు తమ రక్తం ధారపోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని, కార్మికుల అదనపు విలువ పంపిణీ జరగాల్సిందేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి వెంకట రామయ్య అన్నారు. బుధవారం బాచుపల్లి మండల కేంద్రం ప్రగతి నగర్ నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం దగ్గర 138 వ మే దినోత్సవ సందర్భంగా సిపిఎం సిఐటియు జెండాను వెంకట రామయ్య, కే పి పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగనిగళ్ళాఎల బాలపీరులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం తీసుకురావడం అంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని, పెట్టుబడుదారుల కొమ్ముగాయడమేనని, కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకుల జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. మే డే దినోత్సవ సందర్భంగా బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ఉందనడానికి నిదర్శనం ఉపాధి హామీలో బడ్జెట్లో నిధులు తగ్గించటం అన్యాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మత ఉన్మాద బిజెపి నీ ఓడించి, ఎన్నికలలో మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగ ప్రకారం పాలించే పార్టీలు కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఒకే వేదికపై వచ్చి ఇండియా కూటమి ఏర్పడిన అభ్యర్థులను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలో ఆటో స్టాండ్ మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల బాచుపల్లి మండల కన్వీనర్ వెంకట్రాజ్యం, ఎల్లమ్మ, కృష్ణయ్య, పెంటయ్య, మణీ, లక్ష్మమ్మ, నాగ శేషు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు కేసీఆర్ పెట్టిన కేసులకు భయపడ్డామా ..?

**మొదటి పేజి తరువాయి :** పోలీసులతో భయపెట్టి.. మోదీ, అమిత్షా ఏం చేస్తారు? ఈసారి లోక్సభ ఎన్నికల ఫైనల్స్లో తెలంగాణ, గుజరాత్ జట్లు తలబడుతున్నాయి. గుజరాత్ నుంచి వచ్చే మోదీ, అమిత్షాలకు తెలంగాణ పౌరుషాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూపించాలి. గుజరాత్ జట్టును ఓడించి.. కేంద్ర ప్రభుత్వంలో అధికారం చేపడదాం. రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంతడ్డి అన్నారు. కేసీఆర్ చేసిన దోపిడిని చూసి తెలంగాణ ప్రజలు బీఆర్ఎను బంగాళాఖాతంలో కలిపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చారని అన్నారు. 2018లో కేసీఆర్ కుట్ర చేసి కొడంగల్లో నన్ను ఓడించారు.. నేను కొడంగల్లో ఓడినా.. ప్రజల మద్దతుతో మల్కాజిగిరిలో గెలిచానని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇవాళ తాను సీఎంగా ఉన్నానని ఎమోషనల్ కామెంట్స్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి 65 సీట్లు ఇచ్చారని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని హామీ ఇచ్చారు. తన ఇంటి తలుపులు పగలొగట్టి అర్ధరాత్రి పూట అరెస్టు చేశారని చెప్పారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఎవ్వరూ ఎవ్వరికి బయపడాల్సిన అవసరం లేదన్నారు. బస్తీలలో ఉండే 26 కులాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్య శ్రీ కింద రూ. 10 లక్షలు ఇస్తున్నామని అన్నారు. మోదీ కేడీ కలిసి సిలిండర్ రూ. 12 వందలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి ఇంటికి రూ. 500 కే గ్యాస్ ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. డా.రంజిత్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే శేరిలింగంపల్లి మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పదేళ్ల మోదీ పాలనలో తెలంగాణకు కేంద్రం ఇచ్చింది ఏమీ లేదని సీఎం రేవంతడ్డి అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రిజర్వేషన్ల రద్దుకు భాజపా కుట్ర చేస్తోందని విమర్శిస్తే.. గాంధీభవన్కు అమిత్షా ఢిల్లీ పోలీసులను పంపించారు. ఢిల్లీ నుంచి బెదిరిస్తే బెదురుతామా? చంచల్గూడ, చర్లపల్లికి జైలుకే వెళ్లాం. పోలీసులతో భయపెట్టి.. మోదీ, అమిత్షా ఏం చేస్తారు? ఈసారి లోక్సభ ఎన్నికల ఫైనల్స్లో తెలంగాణ, గుజరాత్ జట్లు తలబడుతున్నాయి. గుజరాత్ నుంచి వచ్చే మోదీ, అమిత్షాలకు తెలంగాణ పౌరుషాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూపించాలి. గుజరాత్ జట్టును ఓడించి.. కేంద్ర ప్రభుత్వంలో అధికారం చేపడదాం. రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంతడ్డి అన్నారు. రిజర్వేషన్ల రద్దుకు భాజపా కుట్ర చేస్తోందని విమర్శిస్తే.. గాంధీభవన్కు అమిత్షా ఢిల్లీ పోలీసులను పంపించారు. ఢిల్లీ నుంచి బెదిరిస్తే బెదురుతామా? చంచల్గూడ, చర్లపల్లికి జైలుకే వెళ్లాం. పోలీసులతో భయపెట్టి.. మోదీ, అమిత్షా ఏం చేస్తారు? ఈసారి లోక్సభ ఎన్నికల ఫైనల్స్లో తెలంగాణ, గుజరాత్ జట్లు తలబడుతున్నాయి. గుజరాత్ నుంచి వచ్చే మోదీ, అమిత్షాలకు తెలంగాణ పౌరుషాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూపించాలి. గుజరాత్ జట్టును ఓడించి.. కేంద్ర ప్రభుత్వంలో అధికారం చేపడదాం. రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంతడ్డి అన్నారు. రిజర్వేషన్ల రద్దుకు భాజపా కుట్ర చేస్తోందని విమర్శిస్తే.. గాంధీభవన్కు అమిత్షా ఢిల్లీ పోలీసులను పంపించారు. ఢిల్లీ నుంచి బెదిరిస్తే బెదురుతామా? చంచల్గూడ, చర్లపల్లికి జైలుకే వెళ్లాం. పోలీసులతో భయపెట్టి.. మోదీ, అమిత్షా ఏం చేస్తారు? ఈసారి లోక్సభ ఎన్నికల ఫైనల్స్లో తెలంగాణ, గుజరాత్ జట్లు తలబడుతున్నాయి. గుజరాత్ నుంచి వచ్చే మోదీ, అమిత్షాలకు తెలంగాణ పౌరుషాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూపించాలి. గుజరాత్ జట్టును ఓడించి.. కేంద్ర ప్రభుత్వంలో అధికారం చేపడదాం. రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంతడ్డి అన్నారు.

# జలమండలిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ బృందం : జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 2022 బ్యాచ్ కి చెందిన ఆరుగురితో కూడిన ట్రైనీ ఐఏఎస్ బృందం జలమండలిని సందర్శించింది. ఒకరోజు ఒరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి విచ్చేసి జలమండలి కార్యకలాపాల గురించి వారు తెలుసుకున్నారు. ఎండీ సుదర్శన్ రెడ్డి.. బోర్డు పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు.. భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. కోటి 30 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ మహా నగరానికి భారీ పైపు లైన్ల ద్వారా మంచి నీరు సరఫరా చేస్తున్న పద్ధతిని తెలిపారు. దీంతో పాటు నీటి శుద్ధి, వివిధ దశలలో నీటి శుద్ధీకరణ జరిగే ప్రక్రియ, క్లోరినేషన్, తుది దశగా హైదరాబాద్ కు భారీ మోటర్లతో పంపింగ్ వంటి అంశాల గురించి వివరించారు. రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్.. జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ, ఐటీ, ట్యాంకర్ బుకింగ్– డెలివరీ, మెట్రో కస్టమర్ కేర్, స్కాడా సిస్టం, పని చేసే ప్రాంతాల్లో కార్మికుల కోసం జలమండలి చేపట్టే రక్షణ చర్యలతో పాటు.. ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి, హుడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్– 1, 2 ప్రాజెక్టులు, వంద శాతం మురుగు శుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నగర ప్రజలకు సుదూర ప్రాం తాల నుంచి సరఫరా చేసే విలువైన నీటిని వృథా చేయకుండా జలమండలి ఎప్పటికప్పుడు చేపట్టే అవగాహన కార్యక్ర మాల్ని వివరిం చారు. వాన నీటి సంరక్షణ పద్ధతులను



వివరించే థీమ్ పార్కును జలమండలి నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ థీమ్ పార్కులో భవిష్యత్తు తరాలకు వాన నీటిని ఎలా ఒడిసి పట్టాలో తెలిపే వివిధ పద్ధతుల్ని ఉన్నట్లు వివరించారు. వీటితో పాటు రాబోయే 50 ఏళ్లలో చేపట్టే భవిష్యత్తు కార్యాచరణ గురించి కూడా తెలిపారు. అనంతరం వారు మినీ జెట్టింగ్, సిల్ట్ కార్టింగ్, ఎస్పీటీ వాహనాలతో పాటు.. రోబోటిక్ సీవర్ క్రాక్ తదితర యంత్రాల పని తీరును డైరెక్టర్ ఆపరేషన్స్ – 1 అజ్మీరా కృష్ణ వివరించారు.

# జోరుగా ప్రచారం

## కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అని నాయకుల ఉద్ఘాటన



రహ్మత్నగర్. మేజర్న్యూస్.. రాబోవు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ పార్లమెంట్ సభ్యునిగా తప్పక విజయం సాధిస్తారని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి నవీన్ యాదవ్, సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డితో కలిసి స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి బుదవారం డివిజన్ పరిధిలోని రాజీవ్గాంధీ నగర్, కమలానగర్, ఆరోగ్యనగర్, ఆశయ్యనగర్, నవోదయ నగర్ ,నవీన్నగర్, శివగంగానగర్ తదితర బస్తీలలో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలతో వారు మాట్లాడుతూ దేశరక్షణ అలాగే రాష్ట్రాల ప్రజల సంక్షేమం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యపడుతుందని సూచిస్తు హస్తం గుర్తుపై ఓటు వేసి దానం నాగేందర్ను అత్యంత మెజార్టీతో గెలిప్పిచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రహ్మత్నగర్.. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కంట్రాక్టర్స్ అసోసియోషన్ వారి ఆద్వర్యంలో హెచ్ఎఫ్నగర్లోని అసోసియేషన్ కార్యాలయం వద్ద కమిటి వారు ఏర్పాటు చేసిన కార్మిక జెండాను స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డితో కలిసి బుదవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష్యులు అహ్మద్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల ప్రతినిధులు-

# అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం

**మొదటి పేజి తరువాయి :**ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు,అభ్యర్థులు సహకరించాలని, ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, అభ్యర్థులు క్రిమినల్ అంటెసిడెంట్ (క్రిమినల్ కేసుల ) వివరాలను దిన పత్రికలు,టి.వి.లలో ప్రచురించాలని, ఎన్నికలు సంబంధించిన అనుమతులు 48 గంటల ముందే సువిధ ద్వారా అనుమతి తీసు కోవాలన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాలను అందించాలని,పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు ,విద్యుత్, షెడ్,షామియానాలను ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ద్వారా ఎన్నికల ఫిర్యాదులు చేయవచ్చని,రాజకీయ పార్టీలు తమ పోలింగ్ ఏజంట్లను నియమిం చుకోవాలని రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి,జనరల్ ప్రతినిధి పి.ఐ.శ్రీవిద్య,పోలీస్ ప్రతినిధి శశాంక్ ఆనంద్లు కోరారు.

# ఎల్బీనగర్లో .... వింత రాజకీయం

**మొదటి పేజి తరువాయి :** కాంగ్రెస్లో చేరారు. నియోజకవర్గానికి చెందిన మాజీ టూరిజం శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్గుప్తా కూడా బీఆర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరారు. అనంతరం నియోజకవర్గానికే చెందిన మాజీ కార్పొరేటర్ ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజాగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్కు అత్యంత సన్నిహితుడిని అని చెప్పుకుంటు తిరిగిన వనస్థలిపురం కార్పొరేటర్ ఆర్. వెంకటేశ్వర్రెడ్డి గుట్టు చప్పుడు కాకుండా ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు నియోజకవర్గంలోని పలు ప్రజా సంఘాల ప్రతినిధులను కాంగ్రెస్లో చేర్చుకుంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం తీవ్ర కృషి చేస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న ఎల్బీనగర్ ప్రజలు ఎన్నికల వేళ ఇచ్చే తాయిళాలకు లొంగి పార్టీలో చేరుతున్నారని, తద్వారా నియోజకవర్గంలో బడుగు నాయకులను ఎదగకుండా, బిసి నేత, ఉద్యమ నాయకుడిని ఓడించాలనే కుట్రలు చేస్తున్నారా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయని నియోజకవర్గంలోని పలు పార్టీల బిసి కార్యకర్తలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

సూర్య


## జర్నలిజం గౌరవాన్ని మరింత పెంచాలి : గవర్నర్ శ్రీ రాధాకృష్ణన్



జుబ్లీహిల్స్: మేజర్ న్యూస్: సమాజంలో జర్నలిజం ఉన్నతమైనదని, దాని గౌరవాన్ని మరింత పెంచే దిశగా రాణించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ గారు సూచించారు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (జాట్)రాష్ట్ర బృందంగవర్నర్ శ్రీ రాధాకృష్ణన్ నిమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా గవర్నర్ ఆత్మీయత, ఆప్యాయతతో మాట్లాడి పలు విషయాలు చర్చించారు. యువ జర్నలిస్టులైన మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని వారు ఆకాంక్షించారు. కెరీర్ లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని అభిలాషించారు. మంగళవారం తెలంగాణ రాజ్ భవన్ లో జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగుడాకుల బాలస్వామి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ లక్ష్మీకాంత్, రాష్ట్ర సహకార్యదర్శులు ప్రవీణ్, గోనెల కుమార్, నగర అధ్యక్షులు చిలుకూరి అఖిలేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ , నగర ప్రధాన కార్యదర్శి అనిల్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ సత్యం, రాష్ట్ర నాయకులు సిద్దయ్య తదితరులు గవర్నర్ తో ప్రత్యేక సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి ఇన్ చార్జి గవర్నర్ గా కొనసాగుతుండటం వల్ల మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి,పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రూపొందించిన జర్నలిస్టు డైరీని వారికి బహుకరించారు.

## పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఫలితాలను సాధించిన విఘ్నేశ్వర హైస్కూల్ విద్యార్థులు



అబిడ్స్ జోన్ ఇన్‌చార్జ్,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రకటించిన పదవ తరగతి పరీక్షలో మురికివాడలకు నిలయంగా పేరుగాంచిన జియాగూడ భీమ్‌నగర్ శ్రీలక్ష్మినర్సింహ్మనగర్ ప్రాంతంలోగల విఘ్నేశ్వర హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థులు ఏకంగా వంద శాతం ఫలితాలను సాధించి సరికొత్త రికార్డును సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. గాలయ్య,ప్రిన్సిపాల్ జయశ్రీలు ప్రత్యేకంగా తమ పాఠశాలలో చదివిన 9.5 గ్రేడ్‌ను సాధించిన సుజనా,9.2 గ్రేడ్ సాధించిన విశాల్‌తోపాటు మరిన్ని ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు వారు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ పాఠశాలతో చదివిన ఎందరో విద్యార్థిని,విద్యార్థులు నేడు పలు రంగాల్లో తమ ప్రతిభను కనబర్చి,ఉన్నత స్థానంలో నిలిచి, తమ పాఠశాల,వారి తల్లిదండ్రుల పేరు,ప్రతిష్టలను నిలబెట్టటం ఎంతో అభినందనీయమన్నారు. ఈసారి జరిగిన పదవ తరగతి పరీక్షలో తమ పాఠశాలనుంచి మొత్తం 60 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, వారిలో 60 మంది విద్యార్థిని, విద్యార్థులు పూర్తిగా ఉత్తీర్ణులు కావడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఇది తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు సాధించిన గొప్ప విజయమని,తమ పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంవల్లనే ఈసారి జరిగిన పరీక్షల్లో పదవ తరగతి పరీక్ష రాసిన వారందరు వంద శాతం ఉత్తీర్ణులయినారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సంజు, పర్వత్,రిషిక,సీమ, సరిత,దినేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వనస్థలిపురం కార్పోరేటర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ చేరిక కార్యక్రమంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, లింగోజిగూడ కార్పోరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అనునిత్యం సేవ చేస్తున్న పట్నం సునీత విజయానికి కృషి చేయాలి

**- మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్**

**- 25వకార్పోరేటర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం**





జవహర్ నగగర్, మేజర్‌న్యూస్ః అనునిత్యం ప్రజల కోసం సేవ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని 25వ డివిజన్ కార్పోరేటర్ జమాల్‌పూర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో మేయర్, డిప్యూటి మేయర్‌లు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ చెయి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ...బీఆర్‌ఎస్ పాలకులు అందిన కాడికి దోచుకతిన్నారన్నారు. అభివృద్ధి చేస్తున్నామంటూ గొప్పలు చెబుతూ పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. ఈప్రాంత ప్రజలకు బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు ఎలాంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయని వారికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. జవహర్‌నగర్ కార్పోరేషన్ అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, ప్రజానాయకురాలు సునీత మహేందర్‌రెడ్డిని భారి మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్ బింగి లావణ్యసతీష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ బొబ్బిలి మంజుల యాదగిరిముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు జిమ్మల దేవందర్‌రెడ్డి, కిరణ్, వీరభాస్కర్‌రావు, మాట్ల శ్రీను, రాజుయాదవ్, మంజుల, అనంతలక్ష్మి, సుగుణ, లత,ధనమ్మ, మందుల రజిత, సునీత, మాధవి, జానకి, మంగ, మంజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్‌కు మద్దతుగా నాంపల్లి బిఆర్‌ఎస్ నేతల ఎన్నికల ప్రచారం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని నాంపల్లి నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ పర్యవేక్షణలో విజయనగర్‌కాలనీ డివిజన్‌లో పార్టీ సీనియర్ నేత సి. సంజయ్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్.సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావు గౌడ్‌కు మద్దతుగా డివిజన్‌లోని పలు బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి కరపత్రాలను అందజేసి,లోక్ సభ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి,పద్మారావు గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ సీనియర్ నేతలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, మహిళ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి గెలుపు ఖాయం

**-జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మైలార్‌గడ్డలో పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కేంద్రమంత్రి శ్రీ కిషన్‌రెడ్డి ని పెద్ద మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి మాట్లాడుతూ కిషన్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని మెజారిటీ ప్రజలు బీజేపీకి ఓటు వేస్తామని మూడోసారి మోడీని ప్రధానమంత్రిని చేస్తామని ఉంటున్నారని అన్నారు. దేశంలో అభివృద్ధి జరగాలంటే నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కిషన్ రడెన్డిని గెలిపించాలని సారంగపాణి కోరారు. అడ్రస్‌లేని అభ్యర్థులు బరిలో ఉన్నారని వారు కనీసం ప్రజల వద్ద కూడా వెళ్ళలేని స్థితిలో ఉన్నారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న కిషన్ రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సారంగపాణి కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులతో పాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన నాగోల్ శ్రీ చైతన్య విద్యార్థులు

# వందకు వంద శాతం ఉత్తీర్ణత

**విధ్యార్థులను ప్రశంసించిన ఏ.జి.యం సతీష్, ప్రిన్సిపాల్ గోదాదేవి**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య నాగోల్ విధ్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ సత్తా చాటారు. పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు 10 జి.పి.ఎ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ గోదాదేవి తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఎ.జి.యం సతీష్ 10 జి.పి.ఎ సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. శ్రీ చైతన్య నాగోల్ శాఖలో 10 జి.పి.ఎ 10 మంది విద్యార్థులకు, 9,8 ఆ పై జి.పి.ఎ 14 మంది, 9,7 ఆ పై జి.పి.ఎ 21, 9,5 ఆ పై జి.పి.ఎ 32, 9.0 ఆపై జి.పి.ఎ 51 మంది విద్యార్థులు సాధించారని పాఠశాలలో వందకి వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారని ప్రిన్సిపాల్ గోదాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోదాదేవి, ఎ.జి.యం సతీష్‌లు మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక విద్యా విధానానికి అనుగుణంగా శ్రీ చైతన్యలో క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన సాగుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే అన్ని రంగాల్లో రాణించే విధంగా తమ ఆధ్యాపక బృందం తగిన శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం సతీష్, రీజినల్ ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, జోనల్ కో ఆర్డినేటర్ రఘువంశీ, డీన్ చైతన్య, ఏ.ఓ. క్రాంతిబాబు, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ శ్రీధర్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-V ADDL.METROPOLITAN MAGISTRATE:MEDCHAL-MALKAJGIRI AT: L.B.NAGAR.**

E.P.No. 259 of 2022
In
O.S.No. 314 of 2011

Between:
Banda Ailaiah and another
..Decree Holders/Plaintiffs.
And
D.Balakishan and another
..Judgement Debtors/Defendants.
To
1.D.Balakishan S/o Soorya Naik, aged 48 years, Occ:Employee in HCL Company. 2.D.Vijayalaxmi W/o D.Balakishan, aged 45 years, Occ:Employee in HCL Company. Both R/o Q.No.B-205, HCL Colony, Mallapur, Nacharam, Uppal Mandal, RR District.
..Judgement Debtors/Defendants.

Please take notice that the above named Decree Holders filed the above E.P.No.259/2022 against both of you for execution of the decree passed in O.S.No.314/2011. The above case is posted to 24.6.2024 for your appearance at 10.30A.M. before the said court, either in person or through your counsel. Failing which the matter will be decided in your absence.

//BY ORDER OF COURT//
**J.GOPALAKRISHNA,**
Advocate,
Off:1-1-111/1/35, Plot No.35, Shivpuri Colony, Kapra, AS Rao Nagar, Hyderabad-62.
Cell No.:9849006125.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. MM, RANGA REDDY DISTRICT AT:: HAYATHNAGAR**

O.S. No. 296 OF 2024

BETWEEN:
1. Kopparapu Venkata Krishna Rao S/o L. Ravinath, Aged about 60 years, Occ: Govt., Employee,
2. Kopparapu Sri Harshini D/o Kopparapu Krishna Rao, Aged about 24 years, occ: Student.
3. Kopparapu Sriharini D/o Kopparapu Krishna Rao, Aged about 21 years, Occ: Student.

All are R/o H. No. 83-12-114/A, Ganesh Nagar, near TV Studio, Ramantapur, Amberpet, Hyderabad. ...Plaintiffs
AND
1. The Thahasildar Abdullahpurmet Mandal, Ranga Reddy District.
2. To whomsoever it may. be concerned
...Defendants

Take notice that the Plaintiffs filed a above suit for Declaration vide O.S. No. 296 of 2024 on the file of the Hon'ble II Addl. Junior Civil Judge Cum VII Addl. MM, Ranga Reddy District at Hayathnagar, with regard to Smt. Sita Maha Lakshmi, who is legal wedded wife of the Plaintiff No. 1, mother of the Plaintiffs No. 2 and 3, during her life time, she owned the house Plot bearing No. 61 in Sy No. 73, admeasuring 240 sq yards, situated at Bacharam Village, Abdullapurmet Mandal (erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District, having purchased under the registered Sale Deed vide Document No. 4522/2000, Dt:31-05-2000, from Jana Harsha Estates and Constructions Rep., by its MD, T.V. Ramana Murthy, bounded by All that the Plot bearing No. 61 in Sy No. 73, admeasuring 240 sq yards, situated at Bacharam Village, Abdullapurmet Mandal (erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District and bounded as: NORTH : Plot No. 62; SOUTH : Plot No.60; EAST : Plot No. 83; WEST : 20' Wide Road; and the case is posted on 03-06-2024 at 10:30 am before the above said Hon'ble Court. If anybody is having objection over the said matter, may appear on the said date before the above said Hon'ble Court for filing of counter or any, otherwise, the Hon'ble court will proceed on merits and pass orders as per records available.

//BY THE ORDERS OF THE HON'BLE COURT//
**S. VIJAY PRASHANTH** B.Sc., LL.M.
ADVOCATE
Off: 1-7-204, Road No.12, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad,
Mobile: 9848040508.

# కారు గుర్తుకే ఓటేద్దాం - కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీ, భవాని పురం కాలనీ పలు కాలనీలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటిటి ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసానిని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ పాలనను ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్యే గాంధీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా పని చేయాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : లోక్సభ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారంలో దూసుకెళ్లాలని, పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పిస్తూ, హస్త గుర్తుకు ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీ గెలిపించే విధంగా కృషి చేయాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్ అధ్వర్యంలో 16వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్సభ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారంలో దూసుకెళుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీల గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగయ్యోల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, ఆశీ మల్లేష్, తలారి సాయి ముదిరాజ్,అశోక్, శ్రీనివాసరావు, అసెంబ్లీ కో ఆర్డినేటర్ బత్తుల చిరంజీవి, ఎన్ఎంసి ఎస్సీ సెల్ ఛైర్మన్ దాసరి మహేశ్, బండ్ల విజయ్ కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రఫీయా బేగం, ఎన్ఎంసి మహిళా ప్రెసిడెంట్ ఇందిరా, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,యువ నాయకులు కోలన్ బాల్రెడ్డి, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిజాంపేట్ కార్పొరేషన్‌లో బిజెపిలోకి భారీ చేరికలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్లో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. బుధవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మధురానగర్, బాచుపల్లి కౌసల్య కాలనీ నుంచి టిఆర్ఎస్ నాయకులు, కావు సంఘం నాయకులు బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్, రచ్చ చక్రధర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో గత తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఆకర్షితులవడమే కాకుండా ప్రస్తుతం మల్కాజిగిరిలో కూడా బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. వారి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో వచ్చేది నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అని, రాష్ట్రంలో ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు వల్ల నియోజకవర్గం మౌలిక వసతులు ప్రజా అవసరాలు సంపద రక్షణ వంటి అంశాలు పట్ల అవగాహన ఉన్న రాజేందర్ తప్పకుండా ప్రజా హామీలను నిలబెట్టుకుని ప్రజల మన్ననలు పొందుతారని అన్నారు. మే 13 వ తారీకు పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటెల రాజేందర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌసల్య కాలనీ కావు సంఘం అధ్యక్షుడు రాజేష్,శివ, వెంకట్, వినోద్, బాలాజీ, ప్రవీణ్, శ్యామ్, నరేంద్ర వర్మ, ఓబుల్ రెడ్డి, శ్రీధర్, మధురానగర్ బిఆర్ఎస్ నాయకులు బుసరవు రామకృష్ణ, బాబూ చౌదరి, గాదె వెంకటేశ్వరా రెడ్డి, రావిరాల కమలాకర్, వళరెడ్డి ఉమా మహేష్, కే.నాగేశ్వర్ రావు, గంజి వేణు, శ్రీకాంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# మే డే శుభాకాంక్షలు తెలిపిన టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం కే బోస్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : కార్మికులందరికీ టిఎన్టియుసి రాష్ట్ర కమిటీ తరఫున రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బోసు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం టిఎన్టియుసి, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బోసు టిఎన్టియుసి జెండా ఆవిష్కరించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోహన్ రావు, సుబ్రమణ్య రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబాయ్, కోశాధికారి పై జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్, కంటెస్టెడ్ కార్పొరేటర్ చిత్ర, కార్యదర్శులు కనక రత్నం,బివి సుబ్బారావు, పుణ్యకోటి శాస్త్రి, జోజి నాయుడు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో 7 మంది ఉద్యోగులు పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి : జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏడుగురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో క్యూ సి వి సి వింగ్ సీజీఎం భీమ్ రావు , సెంట్రల్ స్టోర్ డివిజన్ జనరల్ మేనేజర్ రఘునందన్ రెడ్డి సహా వివిధ స్థాయుల్లో పనిచేసే మరో అయిదుగురు ఉన్నారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యుటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీజీఎంలు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, విజయరావు, వినోద్ భార్గవ, టీవీ శ్రీధర్, దశరథ్ రెడ్డి, నాగేందర్ కుమార్, జీఎంలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి బొట్టు పెట్టిన కేశబోయిన కవిత



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో బిజెపిని మరొకసారి గెలిపించాలని కేశబోయిన కవిత అన్నారు. బుధవారం ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ డివిజన్ లో ఉన్న గాంధీ కుటీర్ బస్తీలో ఇంటింటిటి బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సారి మహిళలంతా బిజెపి వైపే ఉన్నారని పేర్కొన్నారు. కిషన్ రెడ్డిని మరొకసారి భారీ మెజారిటీతో లోక్స భకు పంపుతామని కవిత స్పష్టం చేశారు.

# పదవ తరగతి ఫలితాలలో నిజాంపేట శ్రీ చైతన్య విద్యార్థుల విజయఢంకా



## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట లోని శ్రీ చైతన్య విద్యాసంస్థ లోని నిజాంపేట బ్రాంచి విద్యార్థులు 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థినీ ,విద్యార్థులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కూకట్ పల్లి కళాశాల ఏజీఎం రవి కుమార్, కూకట్ పల్లి జోన్ ఏజీఎం శివరామకృష్ణ కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభా కనబర్చి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యం దిశగా అడుగులు వేసి లక్ష్యాన్ని చేరుకోవాలని, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమి లేదు అని అన్నారు. ప్రయత్నిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభతరం అని , మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని తల్లిదండ్రులకు , సమాజంకు ఉపయోగపడేవిధంగా ఉండలని, తల్లిదండ్రులకు, సమాజంకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ పద్మజ, కోఆర్డినేటర్ మురళీకృష్ణ , ప్రిన్సిపాల్ సింధూష , అకాడమిక్ డీన్ సునీల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన పరుచూరి గోపాలకృష్ణ, డైరెక్టర్ వీఏ శంకర్
- కౌన్సిల్ సభ్యుల మధ్య జెండా ఆవిష్కరణ
- తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని ఆధ్వర్యంలో మే డే వేడుకలు

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, ప్రధాన కార్యదర్శి పి ఎస్ ఎన్ దొర, కోశాధికారి వి.సురేష్ ఆద్వర్యం లో కౌన్సిల్ సభ్యుల సమక్షం లో వెంకటగిరి కార్యాలయం లో మే డే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా సినీ నటులు, కవి పరుచూరి గోపాలకృష్ణ, డైరెక్టర్ వీరశంకర్, ఉమాయున్ చేతులు మీదగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు.

అనంతరం పరుచూరి మాట్లాడుతూ సినిమా కార్మికులు అందరు ఐక్యంగా ఉండాలని, సినిమా ఇండస్ట్రీ బాగా ఉండాలని, కార్మిక నాయకుడుగా వల్లభనేని అనిల్ కుమార్ టీం బాగా పని చేయుచున్నారని, కార్మికుల కష్టం లేకుండా ఉండే విధంగా ముందుకు సాగాలని కోరారు. డైరెక్టర్ వీరశంకర్ మాట్లాడుతూ కార్మికులు అందరు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, మే 4 డైరెక్టర్స్ డే విజయవంతం కావాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని కౌన్సిల్ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ సినీ కార్మికులకు ఫెడరేషన్ ఆద్వర్యం లో అన్నివిధాలుగా భరోసా కల్పించడం జరుగుతుందని, ముఖ్యం గా సినీ కార్మికుల రోజువారీ వేతనాలు పెంపుకు కృషి చెయ్యడం జరిగిందని, ఇందుకు ఫిలిం నిర్మాత మండలి వారితో ఫెడరేషన్ మాట్లాడి, అన్ని యూనియన్స్ కి వేతనాలు ఇప్పించడం, వేతనాలు పెంపుదలకు కృషి చెయ్యడమే కాకుండా, శకలం లో ప్రతి 3 సంవత్సలకు 30% వేతనాలు సినీ కార్మికులకు పెంచి ఇప్పించడం, దీనికి అవసరమైన సంబంధిత యూనియన్ లకు వేతనాల అగ్రిమెంట్స్ చేయించి ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వం ద్వారా వచ్చే ఉపాధిపథకాలు ఇప్పించడం, హెల్త్ కార్డు ద్వారా కార్మికులకు ఉచిత మందులు అందించడం, కార్మికుల సమస్యల



పరిష్కారానికి కృషి చెయ్యడం జరుగుతుందన్నారు. షూటింగ్ లొకేషన్ లో కార్మికులు ఇబ్బందులు ఎద్దురైతే ఫెడరేషన్ ముందుండి ఆదుకుంటుందని తెలిపారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, కార్మిక దినోత్సవంగా పేర్కొంటాయన్నామని, ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయని తెలిపారు. 1886లో ఆరంభమైన ఈ ఉద్యమం వందేళ్ళ పండగ జరుపుకుందన్నారు. భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారని, 1923లో మొదటిసారి భారతదేశంలో మే డేను పాటించడం జరిగిందని, 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలవడం తో అప్పటినుండి మే డేను పాటించడం జరుగుతుందని అనిల్ కుమార్ వల్లభనేని పేర్కొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక రాజ్యాధికారాన్ని సాధిద్దాం : రాయబండి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కార్మిక కర్షక కష్టజీవులు ఐక్యతతో రాజ్యాధికారాన్ని సాధించాలని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపేట వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 138వ మే డే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగరవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో బడా పెట్టుబడిదారుల బహుళ జాతి కంపెనీ లీల సామ్రాజవాదులకు కార్మిక కర్షక కూలీల శ్రమను దోచి పెడుతున్నారని, కార్మికులకు చేసింది శూన్యమని అన్నారు.ఎన్నో పోరాటాలద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేటి పాలకులు కాల రాస్తున్నారని కార్మిక చట్టాలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం దుర్మార్గమని ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. భవిష్యత్ కార్యాచరణలో కార్మిక కర్షకుల చైతన్యవంతం చేసి కార్మిక రాజ్యాన్ని స్థాపిస్తామని మేడే సభలో పాండురంగ చారి కార్మికులకు పిలుపునిచ్చారు.మే డే కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మారోజు సునీల్ కుమార్, వర్కర్స్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీ జంగయ్య ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వి రాములు ,సహాయ కార్యదర్శి కొప్పు యాదయ్య, సూర్యాపేట జిల్లా కన్వీనర్ రవికుమార్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ బడే అజయ్ కుమార్ ,పార్టీ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ ,దండు నిరంజన్, రాజేశ్వరరావు ,విజయలక్ష్మి, కమలమ్మ ,సుగుణమ్మ ,కృష్ణమాచారి ,వెంకటరెడ్డి లు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువుకై వై ఆర్ పి ఫౌండేషన్ కృషి : చైర్మన్ ఎలిశాల రవి ప్రసాద్



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :సమాజంలోని పేద విద్యార్థుల చదువు కై వైఆర్ పి ఫౌండేషన్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ ఎలిషాల రవి ప్రసాద్ అన్నారు. ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆర్కే పురం లోని ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవి ప్రసాద్ మాట్లాడుతూ సమ సమాజం కొరకు యువతకు ఆర్థికంగా సహాయం చేస్తూ వారిలో ధైర్యం నింపుతూ విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా వారి విద్యపై తగు శ్రద్ధ ఉంచడం కొరకు ఫౌండేషన్ నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు. ఫౌండేషన్ ద్వారా దాదాపు ఇంటర్మీడియట్ 28 మంది విద్యార్థులకు ఫీజులు చెల్లించి వారు చదువుకోడానికి ఫౌండేషన్ సహాయం చేసిందన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా చదువుకున్న బొడ్డు నవీన్ సాయి అనే విద్యార్థి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం పొందాడని తెలిపారు. పదో తరగతిలో 12 మంది విద్యార్థులు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక లబ్ధి పొంది 9.5 గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించారు అని తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు సహాయం చేసేందుకు తమ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శరత్ చంద్ర, హేమ చంద్ర, ఎడ్ల కృష్ణారెడ్డి, చకిలం శేష గిరి రావు, మురిశెట్టి శ్రీనివాస్, షణ్ముఖం, దయాకర్, వాసు, సిబ్బంది శాంతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సాధికారత బీజేపీతోనే సాధ్యం



ముషీరాబాద్ నియోజకవర్గం, గాంధీ నగర్ డివిజన్ లో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రతి ఇంటి మహిళలకు బొట్టు పెట్టి బిజెపి కి మద్దతు తెలపాలని మోదీ కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు:ముషీరాబాద్ మేజర్ న్యూస్

## బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన కొండా సంగీతారెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఆమె.. మియాపూర్ లో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభాసీ ఒడియా శ్రామిక సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మరోసారి నరేంద్రమోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ధీమా వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాలని ప్రజలంతా నిశ్చయించుకున్నారని ఆమె అన్నారు. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సంగీతారెడ్డి కోరారు. ఆయన గెలువు ద్వారా స్థానికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ పరిష్కారం దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాల్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మధుయాష్కి గౌడ్



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్:చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ యావత్ ప్రపంచ కార్మికులు పండుగ చేసుకునే మేడే రోజు పుట్టినరోజు వేడుకలు జరుపు కోవడం గోపాల్ ముదిరాజ్ అదృష్టమన్నారు. బొంగు వెంకటేష్ గౌడ్, రాకేష్ గౌడ్ ,విష్ణు లు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటుకు పంపుదాం : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలని, కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన సంక్షేమాభివృాఎద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వెయ్యాలని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభిపూర్ రాజు అభ్యర్థించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో బుధవారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభిపూర్ రాజు, స్థానిక డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంభిపూర్ రాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృాఎద్ధిని కొనసాగించాలంటే ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఎం. బాలరెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా నాయకురాలు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రచారం





మియాపూర్,మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్కు మద్దతుగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్, మియాపూర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసి బీఆర్ఎస్ పార్టీ కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రజలను కోరారు.కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే వివేకానంద్

## తెలంగాణ ఎస్ఎస్ సి 2024 లో త్రివేణి చింతల్ విజయభేరి



హైదరాబాద్ మేజర్ న్యూస్: తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో త్రివేణి చింతల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని త్రివేణి చింతల్ ప్రిన్సిపల్ సుబ్బారావు తెలిపారు. త్రివేణి చింతల్ విద్యార్థులు అత్యధికంగా 8 మంది 10/10 జిపిఎ సాధించారని, 9.8 పైగా 7 గురు విద్యార్థులు సాధించారని, 9 పైగా జిపిఎస్ సాధించిన విద్యార్థులు 42 అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ పూల బొకే లతో 10/10 సాధించిన విద్యార్థులు యశ్వంత్ చౌదరి, లహరి, అభినవ్ సాకేత్ రెడ్డి, శ్రీవిద్య ,సాయి మనోహిత, శ్రీ చక్ర సుధన్య, భార్గవి, సాత్విక్ లకు అభినందనలు తెలియజేశారు. ఆల్వాల్ జోనల్ ఇంచార్జ్ వెంకట్రావు మాట్లాడుతూ, ఎ1, ఎ2 గ్రేడులు మొత్తంగా 309 వచ్చాయని, మ్యాథ్స్ ఎ1, ఎ2 గ్రేడులు మొత్తంగా 42, సైన్స్ ఎ1, ఎ2 గ్రేడులు మొత్తంగా 52, సోషల్ లో ఎ1, ఎ2 గ్రేడులు మొత్తంగా 59 వచ్చాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇంచార్జ్ క్రాంతి, ఇన్చార్జిలు వనిత, మీనా, చిన్నారావు లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ శ్రమను గుర్తించాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ శ్రమను గుర్తించాలని, అప్పుడే కార్మికుల కళ్లలో నిజమైన ఆనందాన్ని చూస్తామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం 138వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం(మే డే) సందర్భంగా నిజాంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సభ్యుల ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి కార్మిక సోదరసోదరీమణులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు అని అన్నారు. అన్ని రంగాల్లో కార్మికులు ఎనలేని సేవలను అందిస్తున్నారని, ఎన్నో సేవలను అందిస్తున్న కార్మికులందరికి వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఏఐటీయూసీ సభ్యులు పాలబిందేల శ్రీనివాస్, రాములు, ఆశి యాదయ్య, దుర్గయ్య, వెంకన్న,రాజయ్య, కృాఎష్ణ, యాదమ్మ, అమృాఎత, లక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : సీఐటియు ఆధ్వర్యం లో మియపూర్ విద్యుత్ కార్యాలయం వద్ద, చందా నగర్ హుడా కాలనీలో పలు రంగాల కార్మికుల సమక్షంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ లో సీనియర్ కార్మిక నాయకులు జగదీష్,చందానగర్ లో ఆనంద్ జెండా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి. శోభన్, జోన్ కమిటి సభ్యులు వి. మాణిక్యంలు మాట్లాడుతూ 8 గంటల పని విధానం కోసం, కార్మికుల హక్కుల కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు అని అన్నారు.. కార్మికులు ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. సంపద సృాఎష్టించే కార్మికులకు కనీస వేతనాలు కూడా లేవని చెప్పారు.కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ కి కార్మికులు ఉద్యోగులు అందరు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.సీఐటియు శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి కె కృాఎష్ణ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు,అంగన్వాడీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆయా రంగాల నుండి మహేందర్ శివ కృాఎష్ణ నాగమణి, యశోద, శివలీల, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన బీఆర్ఎస్ నాయకులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృాఎద్ధి సాధ్యమవుతుందని సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. బుధవారం హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ ఆధ్వర్యంలో దానం నాగేందర్ సమక్షంలో దాదాపు 100 మంది బిఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరారు. వీరందరికీ దానం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీలు పేద ప్రజలకు సంజీవినిలుగా పనిచేస్తున్నాయని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే తెలంగాణలో 14 స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కనుక కాంగ్రెస్ పార్టీలో చేరే నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేయాలని స్పష్టం చేశారు. చేరిన వారిలో బిఆర్ఎస్ నాయకులు రాజేందప్రస్రాద్ అశోక్ ప్రభాకర్ గౌడ్ అశ్విన్ కుమార్ పాషా సంతోష్ శ్రీనాథ్ మజీద్ వాసి చింటూ తదితరులు చేరినట్లు తెలిపారు.

# ఘనంగా దేవాలయ ద్వితీయ వార్షిక వేడుకలు



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 26వ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వరా స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్లో రాజు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ రాఘువేంద్ర రావు, కమిటీ సభ్యులు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఎం. బాలరెడ్డి, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువ నాయకులు, భక్తులు స్థానికులూాల్గొన్నారు.

# హైదర్ నగర్‌లో ఊపందుకున్న బిఆర్ఎస్ నేతల ఎన్నికల ప్రచారం

## కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.. కార్పోరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హైదర్ నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కొరకు వారి కుటుంబ సభ్యులతో, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కేసీఆర్ ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ అని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో బీఆర్ఎస్ ది ఒక చరిత్ర అని, దానిని ఎవరూ చెరిపేయ లేరని అన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్ దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ సర్కారు దే అని అన్నారు. అన్నివర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని...గొప్పగొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ మృణాలీ పోత్ భరేకు పీహెచ్‌డీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ,హైదరాబాద్ లోని ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని మృాఎణాలీ ఎస్. పోత్ భరే పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించారు. 'పాలీహెర్బల్ ఎక్స్ ట్రాక్ట్ యొక్క యాంటీ న్యూరోడెజనరేటివ్ యాక్టివిటీ యొక్క ముందస్తు అంచనాలపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ పార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్ బారిక్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధనలో జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రభావాలను మూల్యాంకం చేయడం పై దృాఎష్టి సారించినట్టు తెలిపారు. పాలీహెర్బల్ సారం విట్రో, వి వో పద్ధతుల్లో గణనీయమైన యాంటీఆక్సిడెంట్ చర్యను ప్రదర్శించిందన్నారు.. యాంటీ-అల్జీమర్స్ ఎఫెక్ట్ మూల్యాంకనం సమయంలో, చికిత్స చేయని సమూహంతో పోలిస్తే ప్రాదేశిక జ్ఞాపకశక్తి అభ్యాసం, మెమరీ ట్రయల్స్ లో గణనీయమైన మెరుగుదలతో,పాలీహెర్బల్ సారంచిత్తవైకల్యాన్ని విజయవంతంగా తిప్పికొట్టిందని పరిశోధనలు సూచించినట్టు తెలియజేశారు. మృాఎణాలీ ఎస్.పోత్ భరే సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం,హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ఎస్. కుమార్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు,అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కార్మిక లోకానికి కాంగ్రెస్ పార్టీ అండ : దొడ్ల రామకృష్ణ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కార్మికుల లోకానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దొడ్ల రామకృాఎష్ణ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్ అనిల్ రెడ్డితో కలిసి కార్మిక సోదరులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ ఈ ప్రపంచంలో కష్టపడే ప్రతివారూ కార్మికులే.. శ్రమించే ప్రతివారూ శ్రామికులే అని అన్నారు. అందరూ అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటూ పని చేస్తున్న కార్మికులందరికి మే డే శుభాకాంక్షలు తెలియచేసారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కొంపల్లి శ్రీను కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపిద్దాం : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని ఓటు వేసి గెలిపిద్దామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ముఖ్య నాయకులతో సమావేశమై రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని చర్చించుకున్నారు. ముఖ్య అతిధిగా రంజిత్ రెడ్డి తనయుడు గడ్డం ఆర్యన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృాఎషి చేయాలని కాలనీ వారిని కోరారు. కాలనీ వాసులందరు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, గిరి ప్రసాద్ రెడ్డి, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భాస్కర్, లింగయ్య, యాదవ రెడ్డి, నాగేషగౌడ్, జఫ్ఫార్ హుస్సేన్, యాదగిరి, స్కూల్ శ్రీను, లంబ శ్రీను, ఫారూఖ్, ఖలీమ్, బషీర్, షఫీ, మహేష్, వాలి నాగేశ్వరరావు, రాజు, పాషా, వాలి, చంద్ర శేఖర్, ఫిలిప్, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ బ్రేక్ ఫాస్ట్‌లో పాల్గొన్న కొండా సంగీతారెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం ప్రచారాన్ని ముమ్మరం చేశారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. బుధవారం ఆమె రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలోని ల్యాంకో హిల్స్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓ గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన కమ్యూనిటీ బ్రేక్ ఫాస్ట్ లో కొండా సంగీతారెడ్డి పాల్గొన్నారు. కమ్యూనిటీ సభ్యులు, సిబ్బందికి అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ సమానంగా చూడాలన్న లక్ష్యంతోనే మే డే నిర్వహించుకోవడం జరుగుతోందని ఆమె చెప్పారు. నరేంద్రమోదీ మంచిమంచి పథకాలు, ఆర్థిక విధానాలతో దేశాన్ని ఎంతో అభివృాఎద్ధి చేస్తున్నారని కొండా సంగీతారెడ్డి అన్నారు. ఆ అభివృాఎద్ధిని, విధానాలను ఇక ముందు కూడా కొనసాగిస్తే.. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని అందుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా బీజేపీకి, ప్రధాని నరేంద్ర మోదీకి అండగా నిలవాలని పిలువునిచ్చారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా స్థానిక సమస్యలన్నింటికీ పరిష్కారం దక్కుతుందని సంగీతారెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువు ఖాయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి శాసన సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణ రావు ఆదేశాల మేరకు ఫతే నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ తెనుగు బస్తి హరిజన బస్తీ లో రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు.



పురస్కారం : వంశీ ఉగాదిపురస్కారాన్ని అందుకున్న జీవీఆర్ ఫౌండేషన్ అధినేత గుడిబండి వెంకట రెడ్డి. ఈ కార్యక్రమం రవీంద్ర భారతి లో జరిగింది:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## మే డే సందర్భంగా ఆటో కార్మికులను సన్మానం చేసిన : ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృాఎషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏకాంత్ గౌడ్ అన్నారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా వివేకానంద నగర్ ఆటో స్టాండ్ లోని ఆటో డ్రైవర్లను ఏకాంత గౌడ్ సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఏకాంత్ గౌడ్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను అన్నివిధాలా ఆదుకుంటుందని అన్నారు. ప్రభుత్వ సంస్థలను కూడా ప్రైవేటు పరం చేసే దిశగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తద్వారా ఉద్యోగులతో పాటు కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ సర్కారు విధానాలను తిప్పి కొట్టాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.



కూకట్ పల్లి క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణా రావు పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ సర్దార్ పటేల్ బ్రాంచ్ కు చెందిన విద్యార్థులు 10 /10 జిపిఎ సాధించిన 54 మంది విద్యార్థివిద్యార్థులకు వారిని ఇంతటి ఉన్నతంగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయలను సన్మానించారు.



కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కేపిహెచ్బి కాలనీ భవన నిర్మాణదారుల ఆధ్వర్యంలో మే డే కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, కృాఎష్ణా రెడ్డి, సాయి బాబా చౌదరి, రాజేష్, సాయి శ్రీనివాస్, పాతూరి గోపి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బసవతారక నగర్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు . ఓట్ల కోసం రాజకీయాలు చేసే నాయకులు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకవైపు అయితే ప్రజా సంక్షేమ కోసం రాజకీయాల కతీతంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరొకవైపు అని, ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలి కానీ పదవుల కోసం కాదన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పనిచేసే నాయకుడు మన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు అని అన్నారు. ఇటువంటి నాయకుడిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్ గారు,గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి, సీనియర్ నాయకులు కిషన్ గౌలి, మహేష్ గౌలి, శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, గోపాల్, బాబ్లు సింగ్, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద, ప్రసాద్, ఉమేష్,గంగాధర్, కార్యకర్తలు, బసవతారక నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధిలో కార్మికుల కష్టమే ఇంధనం

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద




జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్మికుల చెమట చుక్కలే ప్రపంచ నావ నడకకు ఇంధనం లాంటిదని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కొనియాడారు. బుధవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఆంధ్ర పాలిమర్స్ నందు నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పాల్గొని బిఆర్ఎస్ కార్మిక విభాగం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు పరిశ్రమలు దినదినాభివృద్ధి చెందుతూ లాభాలు గడుస్తున్నాయంటే దానిలో కార్మికుల శ్రమ, కష్టమే ఇంధనంగా పనిచేస్తుందని అన్నారు. కంపెనీ యాజమాన్యాలు కూడా కార్మికుల శ్రేయస్సు కోసం వారికి అందే సంక్షేమ పథకాలను అందించినట్లయితే పరిశ్రమలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, ఆంధ్ర పాలిమర్స్ కార్మిక విభాగం జనరల్ సెక్రెటరీ డి.రసూల్, ఉపాధ్యక్షులు బిఎంసి రమేష్, టీ. రవికిరణ్, డి. జోగారావు, ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావుకు ఆత్మీయ సన్మానం

## ప్రతి ఓటరు తన ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి-జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్: ప్రతి ఓటరు తన ఓటు హక్కును విధిగా వినియోగించుకోని ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పేర్కొన్నారు. నల్లకుంటలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో పలువురు పౌరులు సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కట్టెల నర్సింగ్ రావు మాట్లాడుతూ సంబంధింత అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాం వద్ద ఒక టెంట్, కుర్చీలు,త్రాగే నీరు ఏర్పాటు చేస్తే ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా ఓటర్లకు ఊరటనిచ్చిన వారవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.సత్యనారయణ, విజయ కుమార్, కేరళ ప్రకాష్, హరికృష్ణ, రాంప్రసాద్,ఎస్.డీ.శ్రీనివాస్, జగన్, మహేందర్, శంకర్, ఉదయ్, ప్రశాంత్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి గెలుపు ఖాయం

## కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ పాలించిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాల ఫలితమే నేడు అల్లాపూర్ డివిజన్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడుతున్నారని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ అన్నారు. బుధవారం కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ మరియు పర్వత నగర్లలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం కార్పొ రేటర్ సబీహా గౌసుద్దీన్ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పది సంవత్స రాలలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలు, నియోజకవర్గంలో ఒక వైపు ఫ్లై ఓవర్లు ,మరోవైపు రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసి ఇంటింటికి మంచినీటి అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వంనికే దక్కుతుంది అన్నారు. ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి చేయడం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి 70 వేలకు పైగా ఓట్లతో గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, పర్వత్నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబా, బ్రహ్మం, జిఎస్ పిల్లి తిరుపతి, మహిళా నాయకురాళ్లు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# టిఎన్టియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం టిఎన్టియుసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎంకె బోసు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి టి ఎన్ టి యు సి జెండా ఆవిష్కరించి కార్మికులందరికీ టి ఎన్ టి యు సి స్టేట్ కమిటీ తరఫున ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మోహన్ రావు, సుబ్రమణ్య రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబాయ్, కోశాధికారి వై జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్, కంటెస్టెడ్ కార్పొరేటర్ చిత్ర, కార్యదర్శులు కనక రత్నం, బి వి సుబ్బారావు, పుణ్యకోటి శాస్త్రి ల్, జోజి నాయుడు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ సత్తాను చాటిన గుడిమల్కాపూర్ ఈడెన్ హైస్కూల్ విద్యార్థులు





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ శివ్‌బాగ్ ప్రాంతంలోగల న్యూ ఈడెన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పాఠశాలను ప్రారంభించి రెండేళ్ళలోనే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి, తాముసైతం అంటూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సరికొత్త రికార్డును సృష్టించారు. ఈ పాఠశాలలో చదివిన సాయి హర్ష (10/10),వినమృతా (10/10)లు గ్రేడ్‌ను సాధించి తమ పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టారని వారు చెప్పారు. పదవ తరగతి పరీక్షలో తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు 10/10 గ్రేడ్‌ను సాధించారని,తమ పాఠశాలనుంచి మొత్తం 63 మంది పరీక్ష రాయగా, 62 మంది ఉత్తీర్ణులయ్యారని,ఇందులో 9.0 గ్రేడ్ సాధించిన విద్యార్థులుకూడ అధికంగా ఉన్నారని పాఠశాల యాజమాన్యంవారు తెలిపారు. ఈ సందర్భంగా న్యూ ఈడెన్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ ఏ. శశిపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ బి. గాలయ్య,ప్రిన్సిపాల్ పి. సుకన్య,అడ్మినిస్ట్రేటర్ కె. సుజాతలు మాట్లాడుతూ గత రెండేళ్ళ క్రితంనుంచే తమ పాఠశాలనుంచి పదవ తరగతి పరీక్షకు హాజరు అయిన విద్యార్థిని,విద్యార్థులు చదువులో తమ సత్తాను చాటిచెప్పి,ఏకంగా ఉత్తమ ఫలితాలను సాధించేదిశగా విద్యార్థిని,విద్యార్థులను తమ పాఠశాల అధ్యాపక బృందం ఎంతో శ్రమించిందన్నారు. పాఠశాల మేనేజ్‌మెంట్ సమన్వయ కృషి, విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంవల్లనే తమ పాఠశాలనుంచి 63 మంది విద్యార్థుల్లో ఏకంగా 62 మంది విద్యార్థిని,విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు క్రమ శిక్షణ,ఉత్తమ టీచింగ్,ఉత్తమ బోధనను అందించడంవల్లనే నేడు పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక సంఖ్యలో ఉత్తీర్ణులయినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు


**- ఎర్ర జెండా ఎగుర వేసిన మధు యాష్కి గౌడ్, ముద్దగౌని లక్ష్మీప్రసన్న - కార్మికులకు దుస్తుల పంపిణీ - గ్రీన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న కార్మికులు**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమేడేను పురస్కరించుకొని బుధవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ పెద్దలు, మాజీ అధ్యక్షులు, కాలనీ వాసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు కాలనీ కమ్యూనిటీ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యుడు టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నలు హాజరై ఈ సందర్భంగా కార్మికులు ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగుర వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ సమాజంలో కార్మికుల పాత్ర అతి కీలకమైనదని, కార్మికుల శ్రమతోనే పరిశ్రమలు, ఆహార ఉత్పత్తులు, రోడ్ల నిర్మాణం, పారిశుద్యం లాంటి వ న్ని సాధ్యపడతాయని, అటువంటి కార్మిక శక్తిని గుర్తించి సమాజం వారిని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. సభలో శివారు కాలనీల ప్రతినిదులు అడిగిన అభివృద్ధి పనులు, సమస్యల గురించి ఎన్నికల కోడ్ అనంతరం వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సమావేశం అనంతరం జరిగిన కార్యక్రమంలో కాలనీ వాసులందరు కలిసి వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కార్మికులను గౌరవిస్తు వారికి దుస్తులు పంపిణీ చేశారు. మహిళా కార్మికులు పుచ్చపండు గ్రీన్ కేక్ కట్ చేసి అందరికి పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటీవల కాలనీ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా సమర్దతతో ఎన్నికలు జరిపి అందరి మన్ననలు పొందిన దయాకర్ ముదిరాజ్, కుమారస్వామి, మూర్తి, ఆంజనేయులు లను కాలనీ వాసులు సత్కరించారు. రాజా మిల్క్ డైరీ దుబాయ్ రాజా, కాలనీ వాసుల ఆర్దిక సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, భావన శ్రీనివాస్, సాయి మందిర్ కమిటి చైర్మన్ మారుతమ్మ, సరస్వతి, కాలనీ మాజీ అధ్యక్షులు భవాని, భద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపేందర్, మనోహర్, ఇసాక్, దుర్గేష్, భిక్షమయ్య, జీవన్‌గౌడ్, చంద్రశేఖర్, ఉదయ్, జ్యోతి, రుక్మిణి, రవీందర్‌గుప్తా, సూర్యకుమారి, నవీన్‌గౌడ్, శ్యామ్‌గౌడ్, జంగయ్య, నరసింహ, అఖిల్, రాజిరెడ్డి, రేణుకలతో పాటు వివారు కాలనీల అధ్యోఉలు రాంబాబు, చిత్తరంజన్, శ్రీశైలం, రవికుమార్, ప్రశాంత్‌గౌడ్, శేఖర్, జక్కిడి సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాందురంగారెడ్డి, రమేష్, నందకిషోర్, యాదయ్యగౌడ్, మహిళలు పాల్గొన్నారు.

## సన్‌స్టోన్ సహకారంతో ఎంబిఏ సూపర్ అచీవర్స్, క్లాస్ ఆఫ్ 2024ని సత్కరించిన మల్లా రెడ్డి విశ్వవిద్యాలయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: సన్‌స్టోన్ సహకారం తో మల్లా రెడ్డి విశ్వవిద్యాలయం కు చెందిన 2024 సంవత్సరవు ఎంబీఏ క్లాస్ యొక్క అసా, దారణ విజయాలను మల్లా రెడ్డి విశ్వవిద్యాలయం (ఎంఆర్ యు) ఈరోజు హైదరాబాద్‌లోని మైసమ్మగూడ, దూలపల్లిలో ఉన్న ప్రతిష్టాత్మకమైన మల్లా రెడ్డి యూనివర్శిటీ క్యాంపస్ ఆడిటోరియంలో వేడుక చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సిహెచ్ మల్లా రెడ్డి, ప్రత్యేక అతిథిగా ఎంఆర్ యు వైస్-ఛాన్సలర్ విఎస్ కె రెడ్డి తో పాటుగా ప్రముఖులు హాజరయ్యారు. ఈ బ్యాచ్‌లో 70% ఇప్పటికే ఉద్యోగాలను పొంది ఉండగా , జూలై నాటికి 100% ప్లేస్‌మెంట్‌ని సన్‌స్టోన్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిష్టాత్మక సంస్థలైన అమెజాన్, టిఎంఐ గ్రూప్, బజాజ్ అలియాంజ్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఐసీఐసీఐ అసెట్ మేనేజ్‌మెంట్, ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్, అంబుజా సిమెంట్ మొదలైన ప్రతిష్టాత్మక సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. సన్‌స్టోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహిత్ వాటల్ మాట్లాడుతూ, మా లక్ష్యం అసాధారణమైన అభ్యాస అనుభవం అందించటం , విద్యను విద్యార్థులకు జవాబుదారీగా చేయడం. మల్లా రెడ్డి సర్, అతని మొత్తం విశ్వవిద్యాలయ బృఎందం విద్యార్థులకు ఈ ఉన్నతమైన ఫలితాలను అందించడంలో మాకు సహాయపడింది. పరిశ్రమ 4.0 నైపుణ్యాలు మరియు నగరంలో అత్యుత్తమ ప్లేస్‌మెంట్‌లతో విద్యార్థులకు సాధికారత కల్పించడాన్ని మేము కొనసాగించాల నుకుంటున్నాము... అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్. మల్లా రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమకు సిద్ధంగా ఉన్న శిక్షణా విధానం తో మా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించటం ద్వారా విద్యార్థుల జీవితానికి అపారమైన విలువను సన్‌స్టోన్ జోడించింది.

## మేడే వేడుకల్లో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: చేవెళ్ల ప్రజలకు మే డే శుభాకాంక్షలు తెలిపారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. తాండూరు నియోజకవర్గంలోని తాండూరు మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మే డే వేడుకలను కార్మికుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మార్కెట్ లోని వర్తక సంఘం, హమాలీ సంఘం సభ్యులతో ముచ్చటించారు. కార్మికుల సంక్షేమం కోసం నరేంద్ర మోదీ సర్కారు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఆర్థిక విధానాలతో దేశం ఇవాళ గణనీయమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. త్వరలోనే ప్రపంచ ఆర్థిక రంగంలో భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానాన్ని ఆక్రమిస్తుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.వీరశైవ సమాజ్ ఆత్మీయ సమ్మేళనం లో కొండా..తాండూర్ లో జరిగిన వీరశైవ సమాజ్ ఆత్మీయ సమ్మేళనం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవం స్థాపకుడు బసవేశ్వరుడు సమాజంలోని అంతరాలను ప్రశ్నించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గం, ఆదర్శాలు, నడవడిక మేటి నాయకులకు మార్గదర్శకమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా కౌలె జగన్నాథం వివాహ వార్షికోత్సవ వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన విశ్వకర్మ నాయకులు, అభిమానులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం 30వ వివాహ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు విశ్వకర్మ నాయకులు, అభిమానులు పాల్గొని దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు విశ్వకర్మల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న కౌలె జగన్నాదం భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, వారికి ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు అందజేయాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళి, గౌరవాధ్యక్షులు చెన్నయాచారి, అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌చారి, లీగల్ అడ్వైజర్ పగిడాల భాస్కర్‌చారి, మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కార్యదర్శి బాణాల ఇందిర, అరుణ, ఝాన్సీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మరో ప్రపంచ స్వాప్నికుడు శ్రీ శ్రీ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగు సాహిత్యంలో మహా ప్రస్థానం శ్రీశ్రీ ని శిఖరాగ్ర కవిగా నిలిపింది అని తెలంగాణ టూరిజం శాఖ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. బుదవారం కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలోని ప్రముక సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో మహాకవి శ్రీ శ్రీ 115వ జయంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ భావ కవిగా, విప్లవ కవిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీశ్రీ సంప్రదాయ కవిత్వానికి భిన్నంగా వాడుక బాషలోని పదాలతో గొప్ప భావాలను పలికించారన్నారు. సినీ కవిగా ఎన్నో ఆణి ముత్యాల లాంటి పాటలను అం దిం చారు అంటు ఆయన రాసిన కలకానిది విలువైనది, తెలుగు వీర లేవరా లాంటి గీతాలు చిరస్మరణీయాలు అంటూ ప్రస్తుతించారు. ఆయన మరోప్రపంచ స్వాప్నికుడు, సమ సమాజ ప్రేమికుడు అంటూ ప్రశంసించారు. గౌరవ అతిధిగా పాల్గొన్న ప్రముఖ సినీ కవి, దర్శకుడు డా. వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ శ్రీశ్రీ జీవిత పరిచయం చేస్తు ఆయన రాసిన కావ్యాలను, కమనీయ సినీ గీతాలను విశ్లేషించి ప్రస్తావించారు. అరవై అయిదు ఏళ్ల క్రితం ఆయన రాసిన పాడవోయి భారతీయుడా పాటలోని అవినీతి బంధు ప్రీతీ, చీకటి బజారు, అలుముకున్న ఈ దేశ ఎటు దిగజారు, పాట ఇప్పటి పరిస్తితుల్లో కూడా అన్వయం కావడం ఆయన దూరదృష్టికి అద్దం పడుతుందంటు కీర్తించారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోర్టు సొసైటీ అధ్యక్షుడు బాజిరెడ్డి శాయి రెడ్డి, బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు పల్లలమర్రి రమేష్, సాహితీ కిర ణం సీనియర్ పాత్రికేయుడు రామచంద్రరావు, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసై టీ అధ్యక్షులు చేపూరిశంకర్‌తో పాటు పలువురు సాహిత్యాభిమానులు పాల్గొ న్నారు.

## లోక్‌దళ్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః మేడేను పురస్కరించుకుని భారత జాతీయ లోక్‌దళ్ (ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకటరాజేశ్వర్ రావు కార్మిక జెండాను అవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో కార్మిక చట్టాలకు తూట్లు పొడిచారన్నారు. కార్మికులంతా ఏకమైతే ప్రభుత్వాలు మనుగడ సాగించవని స్పష్టం చేశారు.

# టెన్త్ పరీక్షలో సత్తాను కనబర్చిన గుడిమల్కాపూర్ వివేకానంద హైస్కూల్ విద్యార్థులు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః గుడిమల్కాపూర్ ఉషోదయా కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన వివేకానంద హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలను సాధించి తమ సత్తాను చాటారు. ఇక్కడి పాఠశాల యాజమాన్యం కేవలం విద్యార్థులకు చదువుయేగాక, క్రీడలు,భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు,క్రమ శిక్షణ,ఉత్తమ బోధన,స్పోర్ట్స్‌ను అందించడంలో ముందంజలో ఉన్న ఈ పాఠశాలనుంచి పదవ తరగతి పరీక్షలను రాసిన వారిలో వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. ఈసారి జరిగిన పరీక్షలో మొత్తం 38 మంది ఉత్తీర్ణులయి,వంద శాతం ఫలితాలను సాధించారని,వీటిలో అత్యధికంగా 9.2 గ్రేడ్‌నుకూడ సాధించి విజయ ఢంకా మ్రోగించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ కమిటీ చైర్మన్ కమలేష్ కుమారి,పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి,న్యూ ఏడ్యుకేషనల్ సోసైటీ అధ్యక్షురాలు కె. రేష్మారెడ్డి,ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమాలు మాట్లాడుతూ తమ పాఠశాలలో వివేకానందుడి ఆదర్శాలు, ఆశయాలు, బోధనలను ఆదర్శంగా తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు బోధించి, వారికి ఉత్తమ బోధనను,క్రమశిక్షణ ను,క్రీడల్లోకూడ బాగా రాణించే దిశగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్‌ను ప్రత్యేకంగా బోధించి, అనంతరం పాఠశాలలోనే సైన్స్ ఫెయిర్,ఏగ్జిబిషన్లు నిర్వహించి,విద్యార్థిని,విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. కనుమరుగవుతున్న కబడ్డీ ఆటలోకూడ విద్యార్థినులను ఉత్తముగా తీర్చిదిద్దుతున్నామని,తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు కబడ్డీ ఆటలో తమ ప్రతిభను చాటిచెప్పి,పలు పతాకాలను సాధించి సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నారని వారు గుర్తు చేశారు. తమ పాఠశాలలో పేద,మధ్యతరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఫీజులో ప్రత్యేకంగా తగిన రాయితీకూడ ఇచ్చి,విద్యార్థిని,విద్యార్థులకు కాస్త ఆసరా నిలుస్తున్నామన్నారు.

# పదవ తరగతి పరీక్షలో 9.8 గ్రేడ్‌ను సాధించిన నారాయణమ్మ హైస్కూల్ విద్యార్థి ఎం.కె.నూరైజ్ ఫైజాన్



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః మెహిదీపట్నం అంబ థియేటర్ సమీపంలోగల నారాయణమ్మ హైస్కూల్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఎం.కె.నూరైజ్ ఫైజాన్ 9.8. జి.పి.ఏ.సాధించి సరికొత్త రికార్డును సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. సుబ్బారెడ్డి,ప్రిన్సిపాల్ శ్యామలా దేవి,స్కూల్ ఇన్‌ఛార్జీ సంజీవరావులు ప్రత్యేకంగా 9.8.జి.పి.ఏ.సాధించిన ఎం.కె. నూరైజ్ ఫైజాన్‌ను పుష్పగుచ్ఛం అందజేసి మిఠాయి తినిపించి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో తమ సత్తాను చాటిచెప్పారని వారు చెప్పారు. తమ పాఠశాలనుంచి పదవ తరగతి పరీక్షలో 32 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చి,ఉత్తమ ఫలితాలను సాధించారని, తమ పాఠశాలనుంచి పదవ తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# కార్మికులకు మేడే శుభాకాంక్షలు

## అంబర్‌పేట బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల



అంబర్‌పేట, మేజర్‌న్యూస్‌ః మేడే సందర్భంగా అంబర్‌పేట బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి కార్మికులకు శుభాకాక్షలను తెలియజేశారు. బుధవారం కార్మిక దినోత్సవం సందర్భంగా విద్యానగర్ దుర్గబాయ్ దేశ్ ముఖ్ హాస్పిటల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఎడ్ల సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోని కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో ఎంప్లాయిస్ యూనియన్ ప్రసిడెంట్ రాంబాబు యాదవ్, వైస్ ప్రసిడెంట్.రాజేష్, స్వామి, జనరల్ సెక్రటరీ నాగేశ్వర్ రావు జాయింట్ సెక్రటరీ . కృష్ణా, నాగేష్‌తో పాటు కార్మిక సిబ్బంది బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు రాహుల్ పాల్గొన్నారు

# పద్మారావు గెలుపు పక్కా



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ గెలుపు పక్కాఅని ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీరాబాద్ నియోజవర్గం అన్ని డివిజన్లలో పాదయాత్ర చేస్తూ డోర్‌టు డోర్ ప్రచారం చేస్తున్నారు ఎమ్మెల్యే ముఠాగోపాల్.

# 'సేవ్ సాయిల్'




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః అంతర్జాతీయ నృత్యదినోత్సవాన్ని పురస్కరించుకుని నృత్యగురువుడాక్టర్‌నిర్మ లావిశ్వేశ్వ రరావు' (ఎన్‌ఎన్ ఎన్‌సీఓ –డైరెక్టర్) ఆధ్వర్యంలో సామాజిక స్పృహతో 'సేవ్ సాయిల్' నృత్యకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం భారత్‌వికాస్ పరిషత్ వేదికపై జరిగింది.

# తమిళనాడు కేరళరాష్ట్రల్లో సంగీత కచేరీలకు అవకాశమే సంకల్పం : డాక్టర్ మంగళంపల్లి స్వర్ణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తమిళనాడు ,కేరళారాష్ట్రాల్లో ఆలయ సందర్శన గొప్ప ఆధ్యాత్మిక వికాసాన్ని , వినోదాన్ని అందిస్తుందని సంప్రదాయ సంగీత గురువు డాక్టర్ మంగళంపల్లి స్వర్ణ పేర్కొన్నారు మాధురి,కవిత,సూర్య, నివేదిత, రేఖ, ప్రేమకుమారి తదితర మిత్రబృందంతో స్వర్ణ ఆధ్యాత్మిక పర్యటన చేస్తున్నారు. మధురై,,రామేశ్వరం, కన్యాకుమారిల్లోని ఆలయాలను సందర్శించారు. కన్యకాపరమేశ్వరి ఆలయం, తిరుచెందూర్ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, పద్మనాభ స్వామి ఆలయాలను సందర్శించారు.స్వామి వివేకానంద రాక్ మెమోరియల్‌ను సందర్శించారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ అన్ని దేవాలయాల్లో సంగీత కచేరిలు నిర్వహించాలనేదే తమ సంకల్పమని డాక్టర్ స్వర్ణ పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, వినోదం, ఆహ్లాదం, వికాసం ఈ పర్యటనల వల్ల కలుగుతాయన్నారు.కేవలం సెల్‌ఫోన్లు, కంప్యూటర్ నెట్‌ల్లో పర్యాటక ప్రాంతాలను చూసి ఆనందించకుండా మండువేసవిలో కూడా క్షేత్రస్థాయి పర్యటనల వల్ల గొప్ప ఆధ్యాత్మిక వికాసం కలుగుతాయన్నారు డాక్టర్‌స్వర్ణ మంగళం పల్లి.నౌకాయానాలు, సముద్ర దర్శనం గొప్ప అనుభూతి అన్నారు.రొటీన్ జీవితాలను పక్కన పెట్టి పర్యాటక ప్రాంతాలను సందర్శించడం ద్వారా జీవితం కొత్తదనాన్ని సంతరించుకుంటుందన్నారు.



# మెగాసిటీ నవకళావేదిక అవార్డులు ప్రదానం...



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ః మెగాసిటీ నవకళావేదిక,వండర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'డా.బీఆర్ అంబేద్కర్ ఎక్స్‌లెన్సీ అవార్డ్సు 2024'–రవీంద్రభారతిలో ప్రదానం చేసారు,హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ జీ. శ్యాంప్రసాద్,సరస్వతీ పుత్రుడు దైవ జ్ఞశర్మ,డీఎల్‌పాండు, .ప్రొ.డీకే రెడ్డి, కంజర్ల ఈశ్వరాచారి అతిథులుగా పాల్గొన్నారు. అంకెనపల్లి మల్లికార్జున్‌రావు వ్యవస్థాపకులున, ఆర్గనైజర్ సెక్రటరీలు–రాఘువ, సాయినాథ్, ఆర్.సాయికుమార్‌లు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. 15మంది ప్రతిభావంతులకు పురస్కారాలను ప్రదానం చేసారు.

# ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావుకు జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలిపిన సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నానక్‌రాంగూడలోని ఆయన నివాసానికి బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రత్యేకంగా నాంపల్లి నియోజకవర్గంకు చెందిన పలువురు పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలతోకల్సి ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు నివాసానికివెళ్ళి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు అన్నగారు ఇలాంటి జన్మదినోత్సవ వేడుకలను జీవితాంతం జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పేదరికంనుంచి వచ్చిన ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు కష్టాలు తెలుసుఅని,అందుకే ఆయన ఆపదలోనున్న వారికి అండగా నిలిచి,ఆపదలో ఆదుకునే ఆపద్బంధువుగా ఎంతో పేరును సంపాదించుకుని,ఆయనకు భగవంతుడు అనునిత్యం ఆయుఆరోగ్యాలతో వర్థిల్లేవిధంగా ఆశీర్వదించాలని ఆయన భగవంతున్ని ప్రార్థించారు.



'తొలకరి జల్లు'కు అరుదైన గౌరవం ః బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నేత మిద్దె సురేష్ రచించిన 'తొలకరి జల్లు' కవిత్వం పుస్తకం రాజారాంమోహన్‌రాయ్ మెమోరియల్ ఫౌండేషన్ కలకత్తాకు ఎంపికయ్యింది. తన తొలిపుస్తకమే ఇలాంటి గుర్తింపురావడం పట్ల మిద్దె హర్షం వ్యక్తం చేసారు. ఈ స్ఫూర్తితో మరిన్ని పుస్తకాలను వెలువరించేందుకు కృషిచేస్తానని మిద్దె పేర్కొన్నారు. పౌరగ్రంథాలయ సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బీజేపీ ప్రచారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గాంధీనగర్‌లో బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపుకోసం స్థానిక కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కిషన్‌రెడ్డి మరోసారి గెలవడం ఖాయమని ఆమె అన్నారు.

## హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాల ఫలితమే నేడు ఓల్డ్ బోయిన్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు వేలాదిగా వచ్చి భారీ ర్యాలీలో పాల్గొన్నారని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో 5000 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పది సంవత్సరాల లో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందరికీ అందయన్నారు. నియోజకవర్గంలో ఒక వైపు ఫ్లై ఓవర్లు ,మరోవైపు రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసి ఇంటింటికి మంచినీటి అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి చేయడం పట్లనే అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి 70 వేల పైచిలుకు ఓట్లతో గెలిచిందన్నారు. గత నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ప్రజల పట్ల పోరాడే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపురి రాజు , కార్పొరేటర్ నరసింహ యాదవ్, ఇర్ఫాన్ , నరేందర్ గౌడ్, ఇజాజ్, కర్రె లావణ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకల్లో పాల్గొన్న మేయర్ నీలగోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద అశి యాదయ్య అధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నిలా గోపాల్ రెడ్డి విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏఐటీయుసీ మున్సిపల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాములు, ఏఐటీయుసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేస్తామని, మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను, రాజ్యంగాన్ని పరిరక్షించుకుంటామని అన్నారు. 138వ మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దుర్గయ్య, బాబు, బాలకృష్ణ, వెంకన్న, రాజు, కృష్ణ ,జీతయ్య, బాగ్యమ్మా, నర్సమ్మ, అమృత, యాదమ్మ కౌసల్య, లక్మి, వుషమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాష సంస్కారయుతమైంది

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ భాష ఇంతకుముందు పాలకులు ఉపయోగించినది కాదని, సంస్కారయుతమైందని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన డాక్టర్ ఎం శ్రీధర్ రెడ్డి ధర్మనిధి సాహిత్య పురస్కార ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా తెలంగాణ భాష పై చర్చ జరిగిందని, అప్పటి ఉద్యమ నాయకుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఆంధ్ర ప్రాంతవు వారిని నొప్పించకూడదని,మనకు మన రాష్ట్రం కావాలి తప్ప ఆంధ్ర ప్రాంతం వారితో విభేదం లేదని చెప్పేవారన్నారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి తో కలిసి తాము తొలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న రోజులను జస్టిస్ సుదర్శన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఉద్యమం తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హైదరాబాద్ విచ్చేసి ఉద్యమ నాయకులతో మాట్లాడినప్పుడు ఆమెతో మాకు వేరే ఏ ప్రతిపాదనలు వద్దు,రాష్ట్రమే కావాలి అని ధైర్యంగా మాట్లాడిన ఏకైక వ్యక్తి డాక్టర్ శ్రీధర్ రెడ్డి అని తెలిపారు. ఉద్యమంలో ఎన్నోసార్లు తీవ్రంగా గాయపడి జైలు శిక్షలు అనుభవించిన శ్రీధర్ రెడ్డి చివరి రోజుల్లో ఇది మనం ఆశించిన తెలంగాణ కాదని, ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని బాధపడ్డట్లు సుదర్శన్ రెడ్డి వివరించారు. తొలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, కవి, రచయిత డాక్టర్ ఎం శ్రీధర్ రెడ్డి పేరుతో ఆయన సతీమణి డాక్టర్ బి.విజయలక్ష్మి సారస్వత పరిషత్తు లో నెలకొల్పిన సాహిత్య పురస్కారాన్ని శతాధిక గ్రంథకర్త కరీంనగర్ చెందిన డాక్టర్ మలయశ్రీ కి పరిషత్తు తరవున అందజేశారు. 25 వేల రూపాయల నగదు జ్ఞాపిక శాలువాతో సత్కరించారు. పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం



చేస్తూ తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, భాష, సాహిత్యం మొదలైన అంశాలపై పరిషత్తు వెలువరిస్తున్న గ్రంథాలు దాదావు 20 పూర్తయ్యాయని తెలిపారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి సతీమణి డాక్టర్ బి విజయలక్ష్మి ఎండోమెంట్ లక్ష్యాలను వివరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. పురస్కార గ్రహీత డాక్టర్ మల్లేశ్వరి తెలంగాణ భాష గురించి ప్రత్యేక ప్రసంగం చేశారు. పలువురు పూర్వ న్యాయమూర్తులు, సాహితీవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మి ప్రత్యంగిరదేవి వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాం పేట మున్సిపాలిటీ బాచుపల్లి ఐశ్వర్యాంబిక తపోవనం (త్రిశక్తి పీఠం) శ్రీలక్ష్మి ప్రత్యంగిరదేవి అమ్మవారిని, (శ్రీ వాసు దేవానంద స్వామి, శ్రీ శక్త్యా నందగిరి స్వామి)లను మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కే. పి. వివేకానంద్ గౌడ్ లు బుధవారం దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిని అయిన అమ్మవారిని దర్శించడం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు అష్టైశ్వర్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ఆగం రాజు, బాలాజీ నాయక్, రవికిరణ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉపాధి కల్పించాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేద ప్రజలకు ఉపాధి కల్పించాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అన్ని ప్రాంతాలను, మతాలను కలువుకొని పోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కుల మతాలకు అతీతంగా పరిపాలన సాగించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కె.యం.ప్రతాప్ అన్నారు. బుధవారం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో, ఖాంఘూర్, కర్మా చారి కాంగ్రెస్ (కేకేసి) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేకేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మికుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కార్మిక వతిరేక పార్టీలన్నారు. ఈ రెండు పార్టీలు నియంత ప్రభుత్వాలు అని అన్నారు. అసంఘటిత కార్మికుల కోసం విధి విధానాలను రూపొందించింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ధరలు పెరిగితే కార్మికులకు కూడా జీతం పెరగాలని జీవోను తీసుకురావడం జరిగిందన్నారు. ఈరోజు కనీస వేతనాలు వస్తున్నాయంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లేనన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నెలకొల్పిన పరిశ్రమలను, కంపెనీలను మూసివేసింది బిజెపి ప్రభుత్వమేనని, మూసివేసిన పరిశ్రమలను తిరిగి ప్రారంభిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. ఈనెల 13వ తారీకున జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని,చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కేకేసి స్టేట్ చైర్మన్ సమీర్,స్టేట్ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పిసిసి సంయుక్త కార్యదర్శి పోలీస్ జీవేందర్ రెడ్డి, బాల్ రెడ్డి వినోద్, కేకేసి కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ సబియాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ బుదవారం మే డే ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని హరి నగర్లో స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంగం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉపాధ్యక్షులు వెంకటేష్, రమేష్, ప్రేమ్ కుమార్, పిల్ల నర్సింలు, నాగుల సత్యం , ఎన్ రమేష్ , బి యాదగిరి, బల్ రాజ్, వీరయ్య, బి యాదగిరి, చంటి, మహమ్మద్ యూసుఫ్, సురేష్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో ను విజయవంతం చేద్దాం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి సాయంత్రం ఐదు గంటలకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టనున్నారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డిలు సంయుక్తంగా నిర్వహించిన పత్రికా సమావేశంలో తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం సాయంత్రం 5 గం.లకు షాపూర్ నగర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి మొదలై, రాయల్ సాగర్ రెస్టారెంట్ వద్ద జరిగే రోడ్ షోలో పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. అంతకుముందు షాపూర్ నగర్ లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంఛార్జ్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, జోష్నా శివారెడ్డి, ఇంఛార్జ్ రమేష్ రెడ్డి, శోభారాణి లతో కలిసి షాపూర్ నగర్ లో ముఖ్యమంత్రి రోడ్ షో కి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు బొంగునూరి కిషోర్ రెడ్డి, మోతె శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, ఏర్వ వెంకట్, రమేష్ మంజుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంటు మరింత అభివృద్ధి చెందుతుంది

## : బిజెపి రాష్ట్ర నాయకుడు, వికారాబాద్ ఇంచార్జి కసిరెడ్డి భాస్కరరెడ్డి

చందానగర్,మేజర్ న్యూస్ : చేవెళ్ల బిజెపి పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించి, ప్రధాని నరేంద్రమోడీని మూడోసారి ప్రధానిని చేయడం కోసం తమ ఓట్లు వేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు, వికారాబాద్ ఇంచార్జి కసిరెడ్డి భాస్కరరెడ్డి చందానగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మరింత అభివృఎద్ధి చెందడం కోసం, నిజాయితీపరుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంటు మరింత అభివృఎద్ధి చెందుతుందని కసిరెడ్డి భాస్కరరెడ్డి ఓటర్లను కోరారు. అవినీతిపరులను గెలిపిస్తే అభివృఎద్ధి కుంటుపడి వారి కుటుంబాలను అభివృఎద్ధి చేసుకోవడంలో మాత్రమే దృఎష్టి పెడుతున్నారని, ఆలోచించి ఓట్లు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఓటర్లనుండి సానుకూల స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలో 123 బూతు అధ్యక్షుడు శివరత్నాకర్, 124 బూతు అధ్యక్షులు తనవ్ నూకల, కో-ఆర్డినేటర్ శోభాదూభే, నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.



# మే డే వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించిన కె.పి.విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా, ఎస్ వి కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఐడిఎ జీడిమెట్లలో ఏ.ఆర్.లైఫ్ సైన్సెస్ యూనిట్ - 2లో కార్మికుల యూనియన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఐఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని, వారి శ్రేయస్సుకు పాటుపడతానన్నారు. కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలువుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి వి.తనింద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి యం.గోవర్ధన్, ఆర్.కృఎష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి పి. కృఎష్ణ, టి.రామ్మూర్తి, కోశాధికారి యం.సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గార శ్రీనివాస్, బిజిలి కృఎష్ణ, మాద రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, యం.డి.రషీద్, జిట్ట రామేశ్వర్ రెడ్డి, ఉరడి మల్లికార్జున్, కారింగుల నటరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# జింఖాన క్లబ్‌లో ఘనంగా మేడే వేడుకలు






అల్లాపూర్, మేజర్న్యూస్ : ఎంతో మంది శ్రామికుల చేతులు కలవకుండా ఏ పారిశ్రామికవేత్త విజయం సాధించలేదని, ప్రతి పారిశ్రామికవేత్త విజయం వెనుక వేల మంది ఉద్యోగులు/కార్మికుల కృఎషి ఉంటుందని హైదరాబాద్ జింకాన ఎప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సుంకన్న అన్నారు. కార్మికుల త్యాగాలకు మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా సుంకన్న, రామరాజు కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో శ్రామికులు లేకుంటే ఏ వ్యాపారవేత్త లేదు. శ్రామికులు లేని దేశం.. దేశమే కాదు. శ్రామికులను తప్పకుండా గౌరవించుకోవాలి. వారిని అగౌరవపరచకూడదు. ఎందుకుంటే జీవితంలో మెట్టు ఎక్కేందుకు ఎందరో శ్రామికులు చేయి వేస్తారు. అప్పుడే ముందుకు సాగగలరు. అలాంటి వారిని తప్పకుండా గౌరవించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంకన్న, రామరాజు, వెంకటేష్, గోవర్ధనరెడ్డి, వాసుదేవయ్య, దసరద్, రమేష్, అధకి సంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రమణరాజు,డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్,గోల్కొండ జోన్

## పదవ తరగతి పరీక్షల్లో గోల్కొండ జోన్ ప్రభుత్వ పాఠశాలల్లో 72.2శాతం మేరకు ఉత్తీర్ణత–ఈ.ఓ. రమణరాజు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పదవ తరగతి పరీక్షల్లో గోల్కొండ జోన్ పరిధిలోని 30 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 1232 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 889 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగిందని,తమ జోన్ పరిధిలో ఈసారి 72.2శాతం మేరకు పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందని, ఈసారి హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఎంతో శ్రద్ధ తీసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులపట్ల ప్రత్యేక చొరవ తీసుకుని,పరీక్షల్లో వారు ఏలాంటి భయాందోళనకు గురికాకుండ ఉండేందుకు వారిలో మరింత ఆత్మస్థయిర్యం,భయాలను పారద్రోలి నిర్భయంగా,గుండె ధైర్యంగా పరీక్ష హాల్‌లోకి వెళ్ళి ప్రశాంత మనస్సుతో పరీక్షలు రాయాలంటూ వారికి తగిన హితబోధ చేయడంవల్లనే,ఈసారి గోల్కొండ జోన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని,విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఉత్తీర్ధులయ్యారని ఆయన గుర్తు చేశారు. గోల్కొండ జోన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు, విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంవల్ల ఈసారి జోన్ పరిధిలో ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిందని,అందుకు కృషి,సహకారం అందించిన వారందకి ఇప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ రమణరాజు తెలిపారు.

# ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో అన్నదానం చేసిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా. సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్)ఆధ్వర్యంలో బుధవారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె.ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో సుమారు 700 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ముజీబ్‌హుస్సేనీ,జిల్లా సభ్యులు కె.ఆర్.రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్,శంకర్, ఏ.వి.శ్రీధర్,చంద్రశేఖర్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని,ఏపిఆర్ఓ మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా షరీఫ్ హబీబ్ ఛవూష్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించండి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కూకట్ పల్లి సర్కిల్ లోనీ ఆల్విన్ కాలనీ డివిజన్లో బిజెపి నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి మీద మార్ఫింగ్ వీడియోలు చేస్తున్నారంటే దీని వెనకాల ఎవరున్నారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండే ఈ వీడియోలు బయటికి వచ్చాయన్నారు. బిజెపి జిల్లా కార్యదర్శి చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని తప్పుడు ప్రచారం చేసి, ప్రజలను మభ్యపెట్టి లాభం పొందారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఇలానే లబ్ధి పొందాలని చూస్తున్నారు. రిజర్వేషన్లు, రాజ్యాంగం రద్దు అనే విప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. అంబేద్కర్ దూరదృఎష్టితో మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొందుపర్చలేదు. సామాజిక వివక్షకు గురైన ఎస్సీ, బీసీ, ఎస్టీ వాళ్లకు మాత్రమే రిజర్వేషన్లు కొనసాగాలని ప్రతిపాదిస్తే దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తూట్లు పొడిచారన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రామరాజు, మణిభూషణ్, కేశవరావు, కేకే చారి, నర్సింగ్ రావు, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల దరిద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి పోగొట్టారు

## కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణకు పట్టిన 10 ఏళ్ల దరిద్రాన్ని ప్రజలు తరిమి కొట్టారని చెడపురుగులాంటి మోడీని బిజెపి ప్రభుత్వాన్ని కూడా ఈ ఎన్నికల్లో ఇంటి బాట పట్టించాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి కూకట్ పల్లి వచ్చిన సందర్భంగా బుధవారం ఆయన సీఎంతో పాటు మూసాపేట చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి ప్రజల ఓటుతోనే నాడు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యునిగా రేవంత్ రెడ్డి గెలిచారని అనంతరం సీఎం కాగలిగారన్నారు. కూకట్పల్లి ప్రజల గుండెల్లో రేవంత్ రెడ్డి గూడు కట్టుకొని ఉన్నారన్నారు ఇక్కడ ప్రజలు సీఎంను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారన్నారు. రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిచిన వెంటనే కూకట్ పల్లి నియోజకవర్గానికి రూ .10 కోట్లు అభివృఎద్ధి కోసం కేటాయించడం సంతోషకరమన్నారు ఎన్నికల అనంతరం ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీఎం తో చర్చిస్తామన్నారు మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో రమేష్ కూకట్పల్లి ప్రజలకు కృఎతజ్ఞతలు తెలియజేశారు.

### కీర్తి రిచ్ మోండ్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## అధ్యక్షునిగా పి. ఇంద్ర ప్రకాష్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కీర్తి రిచ్ మోండ్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.ఇంద్ర ప్రకాష్, ఉపాధ్యక్షులుగా వై మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ అనిత, సంయుక్త కార్యదర్శిగా వి. అజయ్ కుమార్, కోశాధికారిగా కిషోర్ కుమార్ పిప్పె, కార్యవర్గ సభ్యులుగా వి. సోమేశ్వరరావు, వివేకానంద రెడ్డి, సిహెచ్ జీవన్ రెడ్డి, కార్తీక్ రాచేరు, డాక్టర్ పి. రాఘవరెడ్డి, తన్వీర్ ఫాతిమా లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పి ఇంద్ర ప్రకాష్ మాట్లాడుతూ తాము నూతన కార్యవర్గంగా అవకాశం కల్పించినందుకు సభ్యులకు కృఎతజ్ఞతలు తెలిపారు. ఇతర కాలనీలకు ఆదర్శంగా కీర్తి రిచ్ మోండ్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రతకు తోడ్పాటున అందిస్తూ అందరికీ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం కోసం కృఎషి చేస్తామని తెలిపారు.

## చెన్నై షాపింగ్ మాల్‌లో వి ఏ చార్జీలతో అతి తక్కువ బంగారు నగలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత 20 ఏళ్లుగా వస్త్ర, స్వర్ణ వ్యాపారంలో సరికొత్త ఒరవడితో మహిళా లోకాన్ని మైమరిపించి యువతరాన్ని ఉర్రూతలూగించి ఫ్యాషన్ ప్రపంచంలో ఎన్నో సంచలనాలకు కారణమైన చెన్నై షాపింగ్ మాల్ ఇప్పుడు నూతన ఉత్సాహంతో, ఇప్పటి పోటీ ప్రపంచంలో సరికొత్త తరం నాయకత్వంలో కస్టమర్లకు అతి తక్కువ ధరలకే బంగారం అందించే మంచి ఉద్దేశ్యంతో సొంత తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో అద్వితీయమైన డిజైన్లతో అతి తక్కువ వీ.ఏ చార్జీలతో బంగారం అందించడానికి ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి చెన్నై షాపింగ్ మాల్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ సుమ కనకాల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వీ.ఏ చార్జీలు 11% మాత్రమే అంతకుమించి ఉండదనీ, ఇక్కడ నిజంగా, నిజాయితీగా వి.ఏ చార్జీలు 11% మాత్రమే, వి.ఏ చార్జీలు 1% నుండి 11% వరకు మాత్రమే అన్నారు. ఇది దాటి .1% ఎక్కువ అయినా మీరు కొనాలి అనుకున్న బంగారం ఫ్రీగా మీ ఇంటికి తీసుకెళ్లవచ్చు. ఇది చాలా సంతోషించే దగ్గర విషయం, కానీ ఈ సంతోషం ఇక్కడితో ఆగట్లేదు ఈ అక్షయ తృఎతీయకు మన ఆనందాన్ని రెట్టింపు చేయడానికి 11 % కాదు కేవలం 8% వీ.ఎ చార్జీలతో మీ అక్షయ తృఎతీయ కు బంగారం ఈ అక్షయ తృఎతీయకు బంగారం మీ ఇంటికి తీసుకెళ్లవచ్చు. ఎలాంటి షరతులు లేకుండా ఫ్లాట్ 8% వి. ఏ చార్జీలు మాత్రమే. అంతేకాకుండా డైమండ్ క్యారెట్ ధర కేవలం 52000 మాత్రమే,



దాంతోపాటు అడ్వాన్స్ బుకింగ్ లో భాగంగా ఆభరణం ధరలో 10% చెల్లించి బుకింగ్ రోజు ధర – అక్షయ తృఎతీయ రోజు ధరలలో ఏది తక్కువైతే అ ధరకే బంగారం సొంతం చేసుకోవచ్చని చెన్నై షాపింగ్ మాల్ ఎండి తెలిపారు.

## సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డి

### మేడే శుభాకాంక్షలు తెలిపిన పితాని



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడే సందర్భంగా నిజాంపేట్ లోని 31 వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మేడే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం తమ ప్రాంతంలోని ప్రధాన సమస్యలైన తాగునీటి ఎద్దడి, విద్యుత్ సరఫరా మొదలగు వాటి గురించి చర్చించారు. వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. అదేవిధంగా మల్కాజ్ గిరి ఎం.పి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి కుమార్తె పట్నం మనీషా రెడ్డి సమక్షంలో రమ ( యోగా శిక్షకురాలు ) పార్టీలో చేరైన సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆమెను అభినందించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృఎహకల్ప వాసులు ఎం.వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, సరితా రెడ్డి, రాణి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## అసమానమైన వినోద అనుభవాలకు అత్యుత్తమంగా వెలుగొందుతున్న షాట్ ఇండియా



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; గేమింగ్, వినోద పరిశ్రమలో సంచలనాత్మక ఆవిష్కరణలతో పాటుగా దాని నిరంతర విస్తరణను సగర్వంగా షాట్ ప్రకటించింది. 2014లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుండి, వినోద రంగంలో స్థిరంగా నూతన ప్రమాణాలను ఏర్పరుస్తుంది. హైదరాబాద్లోని హైటెక్ సిటీలో ఇటీవలే ప్రారంభించబడిన ప్రతిష్టాత్మక వేదిక , 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో, ప్రపంచ స్థాయి వినోదం, వ్యక్తిగతీకరించిన కస్టమర్ సేవను అందించడంలో షాట్ యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. బౌలింగ్, లేజర్ ట్యాగ్, 40కి పైగా ఆర్కేడ్ గేమ్లు, రెస్టారెంట్ మరియు బార్తో సహా అనేక ఆకర్షణలను కలిగి ఉంది. షాట్ యొక్క వేదికలు ప్రీమియం కార్పొరేట్, పుట్టినరోజు, కిట్టి పార్టీలను హోస్ట్ చేయడంతో పాటు క్లయింట్లకు అనుకూలమైన సౌకర్యాలతో ఈవెంట్లకు పర్యాయపదంగా మారాయి. భారతదేశంలోని సూరత్, అహ్మదాబాద్, పూణే, ముంబై వంటి ప్రధాన నగరాల్లో షాట్ ఇప్పటికే చెరగని ముద్ర వేసింది. 550 మందికి పైగా ఉద్యోగులను కలిగి వుంది. దాని ప్రపంచ విస్తరణ వ్యూహంలో భాగంగా ముంబై, ఢిల్లీ – గుర్గావ్, ఇండోర్, వెలుపల సహా ఇతర ప్రధాన నగరాల్లో అదనపు వేదికలను తెరవడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.సంస్థ యొక్క భవిష్యత్తు ప్రణాళికలపై సిఓఓ స్మీత్ షా మాట్లాడుతూ మేము వేగంగా అభివృఎద్ధి చెందుతున్నాము. ప్రపంచ విస్తరణ ప్రణాళికలో భాగంగా 2025 నాటికి పరిశ్రమలో 40% మార్కెట్ వాటా ని స్వాధీనం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు. అతిధుల సంతృఎప్తిని మరింత మెరుగుపరచడానికి, షాట్ (షాట్) తన మొబైల్ అప్లికేషన్ను ప్రారంభించింది, దీని ద్వారా వినియోగదారులు సజావుగా స్లాట్లను బుక్ చేసుకోవడం తో పాటుగా ప్రత్యేక ఆఫర్లను యాక్సెస్ చేయవచ్చు. ఈరోజే షాట్ని సందర్శించండి మరియు అత్యున్నత స్థాయి ప్రపంచాన్ని అనుభవించండి! చిరునామా: సత్వ, నాలెడ్జ్ సిటీ రోడ్, శిల్ప గ్రామ్ క్రాఫ్ట్ విలేజ్, హైటెక్ సిటీ, హైదరాబాద్, తెలంగాణా 500081 తాజా ఆఫర్లు, ఈవెంట్ల కోసం ఇన్స్టాగ్రామ్లో షాట్ ఇండియాను అనుసరించండి:



కాప్రా,మేజర్ న్యూస్. మేడే సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘం , కార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో తాపీ, పెయింటర్ కార్మికుల పారిశుధ్య కార్మికులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతోకలిసి జెండానుఎగురవేశారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులుగా మీకున్న సమస్యలు నా దృఎష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆ దిశగా నా సహా సహకారాలు పూర్తిగా మీకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, శివాజీ, నవీన్ గౌడ్, వూస రమేష్, బాబు, చిన్న దుర్గయ్య, కత్తుల రాజ్ కుమార్, కొయ్యడ జయపాల్, నరహరి, కరుణాకర్, మౌల, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## మనం పడే కష్టమే మనకి నిజమైన ప్రతిఫలాన్ని అందిస్తుంది : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మనం పడే కష్టమే మనకి నిజమైన ప్రతిఫలాన్ని అందచేస్తుందని కె.యం.ప్రతాప్ అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి నగర్ లోని ఆల్మేలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కార్మికుల యూనియన్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ఐఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన కార్మికులకు మేడే శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్మెలో కంపెనీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాంతారావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామచందర్, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కార్యనిర్వాక కార్యదర్శి సురేష్, కోశాధికారి జయన్న, రాజు, కుమార్, చిన్నపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.